


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 3 జనవరి 2025 | 10 పేజీలు


# రాయికల్ రాజకీయంలో అనిశ్చితి

- అధికార పక్షంలో ఆధిపత్య పోరు
- ప్రతిపక్షంలో నాయకత్వ లోపం
- అన్ని పార్టీల క్యాడర్‌లో అయోమయం
- సవాలు గా మారనున్న స్థానిక సంస్థల ఎన్నికలు



**సూర్య,రాయికల్**

జగిత్యాల నియోజకవర్గంలో అతిపెద్ద మండలం, మున్సిపల్ పట్టణం రాయికల్. రాజకీయాలను శాసించడంలో,రాజకీయ నాయకుల తలరాతలు మార్చడంలో రాయికల్ మండలమే కీలకం. జగిత్యాల నియోజకవర్గం వర్గానికి ఎన్నికల ముఖచిత్రంలో రాయికల్ ప్రజల తీర్పు విలక్షణం. జగిత్యాల నియోజక వర్గంలో జగిత్యాల పట్టణం, జగిత్యాల రూరల్, రాయికల్, సారంగాపూర్, బీర్పూర్ మండలాల ఓటర్లే ఎమ్మెల్యేను ఎన్నుకోవడంలో ప్రధాన భూమిక పోషించేది. తరతరాలుగా నాయకుల తలరాతలు మారుస్తున్నది రాయికల్ మండలం. కాగ మండలంలో రాజకీయ పార్టీల నాయకుల మధ్య సయోధ్య లేకపోవడం, నాయకత్వ లోపం ముఖ్యంగా నియోజకవర్గ స్థాయి నాయకుల మధ్య ఆధిపత్య పోరు, ప్రతిపక్షంలో నాయకత్వ లోపంతో రాజకీయా అనిశ్చితి నెలకొన్నది.దీంతో పార్టీని నమ్ముకున్న కిందిస్థాయి నాయకుల మధ్య అయోమయం నెలకొన్నది. 2లో

### నియోజకవర్గంలో విద్యా ,వైద్యం సాగునీరు

# అందించడం నా తొలి ప్రాధాన్యత

**- రాష్ట్ర రవాణా,పౌర సరఫరాల శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**సూర్య సైదాపూర్**

నియోజకవర్గంలో విద్యా ,వైద్యం సాగునీరు అందించడమే తొలి ప్రాధాన్యత అని రాష్ట్ర రవాణా,పౌర సరఫరాల శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 2025 సంవత్సరంలో అంత మంచే జరుగుతుంది హుస్నాబాద్ గౌరవాన్ని మరింత పెంచుతా అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీ బలోపేతం పై పని చేయాలి.స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గెలవాలి సర్పంచ్ లుగా మన వాళ్ళే గెలవాలి...ఎన్నికల్లో పోటీ చేసే వారు గ్రామాల్లో కష్టపడి పని చేయాలి అని అన్నారు.ఫ్లడ్ ఫ్లో కెనాల్ ద్వారా చిగురు మామిడి, సైదాపూర్ మండలాలకు సాగు నీరు అందించే భాధ్యత తనేదని అన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గ్రామ గ్రామాన ప్రతి ఇంట్లో అవగాహన కల్పించాలి.ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరుగుతుంది అర్హులకు తప్పకుండా (మిగతా 2లో)



### ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

# గ్రామస్థాయిలో ప్రజలకు చేరాలి

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రభుత్వ సంక్షేమ ఫలాలు గ్రామస్థాయిలో ప్రజలకు అందేలా చర్యలు అధికారులు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం గ్రామ పంచాయతీల పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వే, జాతీయ ఉపాధి హామీ పనులు, గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ, డంపింగ్ యార్డ్, విద్యుత్ సరఫరా పనులు, గ్రామ పంచాయతీ ఎన్నికల సన్నద్ధత వంటి పలు అంశాల పై కలెక్టర్ (మిగతా 2లో)

### పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు అందించేలా

# గురుకులాల నిర్వహణ



- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
- రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్ పర్యవేక్షణపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్

**సూర్య రాజన్న సిరిసిల్ల** 2లో

### గ్రామైక్య సంఘాల సభ్యులు

# "ఆరోగ్య మహిళ"ను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గ్రామైక్య సంఘాల సభ్యులు ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. తిమ్మాపూర్ మండలంలోని ముక్తపల్లి గ్రామ పంచాయితీ ఆవరణలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళ క్యాంపును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు.క్యాంపు నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించి రిజిస్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మహిళలతో మాట్లాడుతూ 45 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి మహిళ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. గ్రామంలోని ప్రతి మహిళకు తప్పనిసరిగా వైద్య పరీక్షలు జరగాలని, ఆ దిశగా గ్రామ సంఘాల సభ్యులు అవగాహన తీసుకురావాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే కాకుండా మారుమూల గ్రామాల్లోనూ క్యాంపులు నిర్వహించి ఆరోగ్య మహిళ పరీక్షలు చేయాలని వైద్య ఆరోగ్య అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వ్యాధి నిర్ధారణ అయిన వారిని గుర్తించి వైద్య సహాయం (మిగతా 2లో)



# రాయికల్ రాజకీయంలో అనిశ్చితి..!

**సూర్య,రాయికల్**

కింది స్థాయి నాయకుల్లో నైరాశ్యం.. అధినాయకుల అలసత్వం రాయికల్ మండలంలో 32 గ్రామాలు ఉండగా, అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ ,బిజెపి,బిఆర్ఎస్ పార్టీల నాయకులు గత ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికలలో పోటాపోటీగా పార్టీ జెండాలు మోసి తమ నాయకుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశారు.ఎన్నికలు పూర్తయిన నుండి రాష్ట్ర రాజకీయాల్లో జరుగుతున్న మార్పులకు అనుగుణంగానే జగిత్యాల నియోజకవర్గంతో పాటు రాయికల్ మండలంలో సైతం కిందిస్థాయి నాయకుల్లో ఆయా పార్టీల అధిష్ఠానం పట్ల కిందిస్థాయి క్యాడర్ అంత నిరాశక్తితో ఉన్నారు. తమ పార్టీల ఆదేశానుసారం కిందిస్థాయి నాయకులు పలు కార్యక్రమాలలో పాలుపంచుకుం టున్నప్పటికీ,పార్టీ అధినాయకత్వం, నాయకులు అంద కిందిస్థాయి కార్యకర్తలకు దక్కకపోవడంతో అధినాయకుల అలసత్వం పట్ల కార్యకర్తలు అసంతృప్తితో ఉన్నారు.

**పార్టీల ప్రచార పోరులేదు.. కార్యకర్తలలో జోరు లేదు.**

ఓ పక్క గ్రామాలలో పాలకవర్గాల పదవీకాలం ముగిసి ఏడాదికి పైగా గడుస్తున్నప్పటికీ, మరో పక్క స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్నప్పటికీ ప్రధాన పార్టీల అధినాయకత్వం పార్టీ కార్యకర్తల పై దృష్టి పెట్టకపోవడం,తమ పార్టీలు చేసిన సంక్షేమ పథకాల పట్ల ప్రజల్లోకి నాయకులు తీసుకెళ్లకపోవడంతో గ్రామాల్లో నిశ్శబ్ద వాతావరణం నెలకొన్నది. గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీ ,జెడ్పిటిసిల పదవి కాలం ముగియడం, మరో కొన్ని రోజుల్లో మున్సిపల్ పాలకవర్గాల పదవీ కాలం సైతం పూర్తి కానుంది.అయిన గ్రామాల్లో, పట్టణాల్లో పార్టీల ప్రచారం కనబడడం లేదు, కార్యకర్తల్లో నయా జోష్ ఆగుపించడం లేదు.

**ఆధిపత్య పోరు..నాయకత్వ లోపం..కార్యకర్తలకు శాపం.**

అధికారపక్షంలో ఎమ్మెల్యే,ఎమ్మెల్సీల మధ్య ఆధిపత్య పోరు,ప్రతిపక్ష పార్టీలలో నాయకత్వ లేమి కార్యకర్తలకు శాపంగా మారింది. అధికార పార్టీ అధినాయకుల మధ్య ఆధిపత్య పోరు వల్ల ఇప్పటికే నామినేట్ పదవులు మండలంలో నిలిచిపోగా,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ,జడ్పిటిసి,కౌన్సిలర్ల సీట్లు ఎవరికి దక్కుతాయో తెలియక అయోమయ పరిస్థితిలో అధికార పార్టీ కార్యకర్తలు ఉన్నారు.అలాగే ప్రధాన ప్రతిపక్షమైన బిఆర్ఎస్,బిజెపి పార్టీల కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపడానికి ఆయా పార్టీల అధినాయకులు అలసత్వం వహించడం వల్ల కార్యకర్తలు పూర్తిస్థాయిలో నిరాశలో ఉన్నారు. కార్యకర్తలను ఆదుకోవడంలో అధికార పార్టీ అధినాయకులు పోటాపోటీగా పరామర్శలు చేస్తున్నప్పటికీ,ఆధిపత్య పోరు వల్ల కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నారు.ఇటు ప్రతిపక్షంలో కార్యకర్తలను ఆదుకోవడానికి కోసం కనీసం ప్రధాన నాయకులు పాటుపడడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.అటు అధినాయకుల ఆధిపత్య పోరు,ఇటు ప్రతిపక్ష పార్టీలో నాయకత్వం లోపంతో రాయికల్ మండల రాజకీయంలో పూర్తిస్థాయిలో అనిశ్చితి నెలకొంది.ఇప్పటికైనా పార్టీల అధినాయకులు స్పందించి పార్టీల ప్రచారం ఎలా కొనసాగిస్తారో, స్థానిక సంస్థల సమరానికి కార్యకర్తలను ఏ విధంగా సన్నద్ధత చేస్తారో వేచి చూడాల్సిన పరిస్థితి రాయికల్ లో నెలకొంది.

# ప్రభుత్వ సంక్షేమ ఫలాలు గ్రామస్థాయిలో ప్రజలకు చేరాలి..

**(మొదటి పేజీ తరువాయి)**

సుదీర్ఘంగా చర్చించారు. ప్రతి మండలంలో ఉపాధి హామీ పనుల్లో లేబర్ టర్న్ ఔట్ పెంచాలని, ఉపాధి కార్మికులకు కూలీల చెల్లింపు సకాలంలో జరిగేలా చూడాలని, కూలీల చెల్లింపులు ఎటువంటి సమస్యలు రావద్దని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. గ్రామాలలో నూతనంగా నిర్మాణం అవుతున్న ఇండ్లలో స్వచ్ఛ భారత్ మిషన్ కింద వ్యక్తిగత మరుగుదొడ్లు (ఐ.హెచ్.హెచ్.ఎల్) మంజూరు చేయాలని కలెక్టర్ తెలిపారు.గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పై మండల పంచాయతీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. గ్రామాలలో చెత్త అధికంగా ఉంటున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, రోడ్ల పై ఎక్కడా చెత్త, ప్లాస్టిక్ ఉండకుండా పంచాయతీ కార్యదర్శులను బాధ్యులను చేయాలని, ప్రతి రోజు మల్టి పర్పస్ వర్కర్లతో రోడ్లు శుభ్రం చేయించాలని, పారిశుధ్య పనులను నిరంతరం తనిఖీ చేయాలని అన్నారు. ప్రతి రోజు గ్రామాలలో జరిగే పారిశుధ్య పనులు తనిఖీ చేస్తూ సిబ్బంది అటెండెన్స్ వేయాలని, సంక్రాంతి నాటికి పరిస్థితులు మారాలని అన్నారు. ఎంపిఓ లు అధికంగా గ్రామాలను తనిఖీ చేయాలని, సదరు తనిఖీ వివరాలతో నివేదిక అందించాలని అన్నారు. గ్రామాలలో ఉన్న సెగ్రిగేషన్ షెడ్ పని తీరు పరిశీలన కోసం ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారికి తెలిపారు.గ్రామీణ ప్రాంతాలలో నర్సరీ లలో బ్యాగ్ ఫీలింగ్ ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి గ్రామంలో ఉన్న విద్యుత్ , త్రాగు నీటి సమస్యల వివరాలను వచ్చే శనివారం నాటికి జిల్లా పంచాయతీ అధికారికి అందించాలని కలెక్టర్ ఎంపిడిఓ లకు సూచించారు. జాతీయ ఉపాధి హామీ క్రింద గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి చెల్లింపులు సంక్రాంతి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలని, ప్రతి గ్రామంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు పోలింగ్ కు అవసరమైన పోలింగ్ కేంద్రాలు, అవసరమైన సిబ్బంది మొదలగు వివరాలను సరి చూసుకోవాలని అన్నారు.ప్రజా పాలన ద్వారా ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తుదారుడి ఇంటికి వెళ్లి ప్రస్తుత స్థితి గతి తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ప్రతి మండలంలో నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం స్థలాన్ని గుర్తించి పనులు వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జడ్పి సీఈఓ నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు అందించేలా గురుకులాల నిర్వహణ

**సూర్య రాజన్న సిరిసిల్ల**

పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు అందించేలా జిల్లాలోని గురుకులాలు , సంక్షేమ హాస్టల్స్ కేజీబీవీలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు .గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్ పర్యవేక్షణ పై అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, కేజీబీవీ లలో విద్యార్థుల సంఖ్య, ఎంత మంది వంట మనుషులు ఉన్నారు, రోజు ఎంత మంది విధులకు హాజరు అవుతున్నారు, పారిశుధ్య సిబ్బంది, పిల్లల ఆరోగ్య సంరక్షణకు చేపడుతున్న చర్యలు, నాణ్యమైన భోజనం , త్రాగు నీటి సరఫరా, తదితర వివిధ అంశాల పై కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, ఏకలవ్య మోడల్ స్కూల్స్, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఇక నుంచి జిల్లా యంత్రాంగం పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు.జిల్లాలోని ప్రతి కేజీబీవి నిర్వహణలో ఆయా మండలాల ప్రత్యేక అధికారులు, తహసిల్దారులు, ఎం.పి.డి.ఓ.లు పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని బాలికా రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవి లలో మహిళా సిబ్బంది మాత్రమే విధులు నిర్వహించేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. రానున్న 15 రోజులలో రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రభుత్వ హాస్టల్స్ లో చదివే విద్యార్థులకు హెల్త్ చెక్ అప్ నిర్వహణకు షెడ్యూల్ తయారు చేయాలని, ప్రతి నెల విద్యార్థులకు చెక్ అప్ జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. హాస్టల్స్ లో పిల్లలకు అవసరమైన కనీస సదుపాయాల కల్పన చర్యలు చేపట్టాలని, డార్మెంటరీలో పిల్లల సంఖ్య అనుగుణంగా అవసరమైన మంచాలు, దుప్పట్లు అందుబాటులో ఉండేలా చూడాలని, పిల్లలకు డైనింగ్ ఏర్పాట్లు, హాస్టల్స్ పారిశుధ్య నిర్వహణ పక్కాగా ఉండాలని అన్నారు. పిల్లల అకాడమిక్ సంబంధించి గణితం, సైన్స్, ఆంగ్ల భాష పై అధికంగా శ్రద్ధ పెట్టాలని అన్నారు. కేజీబీవి లోని విద్యార్థులకు ఈ సబ్జెక్టు ఆన్ లైన్ ద్వారా కోచింగ్ అందిస్తున్నామని, మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ సంతాప దినాలు ముగిసిన తర్వాత ఈ కోచింగ్ సౌకర్యాన్ని మిగిలిన రెసిడెన్షియల్ పాఠశాలలకు విస్తరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో స్టోర్ రూమ్, క్లీనింగ్ ఏరియా , వంట గది పరిసరాలు సంపూర్ణ పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన కామన్ డైట్ ప్రకారం సరుకులు సరఫరా చేయని పక్షంలో కాంట్రాక్టర్ ను చేంజ్ చేయాలని అన్నారు. గురుకులాల నిర్వహణ సంబంధించి ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలను ఎప్పటి కప్పుడు మండల స్థాయిలో పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో వేములవాడ రెవెన్యూ డివిజన్ అధికారి రాజేశ్వర్,జిల్లా విద్యాశాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, ఎస్.డి.సి. రాధాబాయి, మండల ప్రత్యేక అధికారులు ఆర్ సి ఓ లు ప్రిన్సిపల్ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో విద్యా ,వైద్యం సాగునీరులు

# అందించడం నా తొలి ప్రాధాన్యత

**(మొదటి పేజీ తరువాయి)**

ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చూస్తా ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తాం అని ఎవరైనా ప్రజలను మోసం చేస్తే సహించేది లేదు అని అన్నారు.కొత్త రేషన్ కార్డులు వస్తున్నాయి... సంక్రాంతి కి రైతు భరోసా ఇస్తాం..సన్న వడ్లకి 500 బోనస్ ఇచ్చాం వరి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతుల ఖాతాలో డబ్బులు వేసాం పాఠశాల విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచాం ప్రభుత్వ ఉద్యోగులు ఒకటో తారీఖు జీతాలు వస్తున్నాయి ఇప్పటికే గ్రామాల్లో రోడ్లు ఓపెన్ జిమ్ ల నిర్మాణం జరుగుతుంది అని అన్నారు. ప్రతి గ్రామానికి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తం మెరుగైన విద్య వైద్యం అందించే బాధ్యత నాది కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలు ఆలోచించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దొంత సుధాకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్ కిష్టయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాదెండ్ల రాజు కుమార్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామైక్య సంఘాల సభ్యులు "ఆరోగ్య మహిళ"ను సద్వినియోగం చేసుకోవాలి

**(మొదటి పేజీ తరువాయి)**

అందించాలని తెలిపారు. ఈ క్యాంపులో జిల్లా కలెక్టర్ హిమోగ్లోబిన్ పరీక్ష చేయించుకున్నారు.

**అంగన్వాడీ కేంద్రం సందర్శన**

ముక్తపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆకస్మికంగా సందర్శించారు. పిల్లల హాజరు, నమోదు రిజిస్టరును పరిశీలించారు. బోధిస్తున్న సిలబస్ గురించి అంగన్వాడీ టీచర్ ను అడిగారు. సరఫరా అవుతున్న పోషకాహారం పరిశీలించారు. అంగన్వాడికి పిల్లల హాజరు శాతాన్ని పెంచాలని సూచించారు. గృహ సందర్శనలు చేసి తల్లిదండ్రులకు అంగన్వాడి సేవల గురించి అవగాహన కల్పించాలన్నారు. గర్భిణీ, బాలింతలకు కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఎంపీడీవో విజయ్ కుమార్, కోఆర్డినేటర్ సనా పాల్గొన్నారు.

# పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

**సూర్య, హుజూరాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం పోతిరెడ్డి పేట గ్రామంలోని పంట క్షేత్రా లను జిల్లా వ్యవసాయ అధికారి జె. భాగ్యలక్ష్మి పరిశీలించి రైతులకు సలహాలు, సూచనలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వరిలో సమగ్ర ఎరు వుల వాడకంలో కాంప్లెక్స్ ఎరువులు వాడకూడదని అన్నారు. దీనిలో 13 శాతం గంధకం ఉండటం వల్ల పంటపై సల్ఫైడ్ ఇంజురీ ప్రభావంతో దెబ్బతినడం జరుగుతుందని, రైతులు అధిక ధర ఉందని పొటాష్ ని వాడడం తగ్గించారని, నాటు వేసిన 30 రోజులు లోపు పొటాష్ వేయాలని అన్నారు. ఒకే వరి పంట పండించే పొలాల్లో రైతులు ప్రతి యాసంగిలో జింక్ సల్ఫేట్ ని ఎకరాకి 20 కిలోలు ప్రధాన మడిలో ఆఖరి దమ్ములో తప్పక వేయాలన్నారు. నాటు వేసే ముందు నారు ఆకు కొనలు కత్తిరించి నాటలని అన్నారు. పంటల నమోదు పక్రియలో ఏఈఓ లు క్షేత్ర సందర్శన చేసినప్పుడు రైతులు సాగు చేసిన పంటలను సర్వే నెంబర్ల వారీగా వివరములు తెలియజేయాలని అన్నారు. దీని ఆధారంగానే కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల వ్యవసాయ అధికారి చాడ భూం రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి పొద్దుటూరి సతీష్, రైతులు మూల చంద్రశేఖర్ రెడ్డి, వంగల వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# సింగరేణిలో మే-31వ తేదీ వరకు బదిలీలు నిలిపివేత

## - డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల బదిలీలను నిలిపివేస్తు డైరెక్టర్(పా) జి.వెంకటేశ్వర్ రెడ్డి సర్క్యులర్ జారీ చేశారు. మే-31వ తేదీ వరకు ఎటువంటి బదిలీలు జరగవని తెలిపారు. సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ ఆదేశాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. 5 నెలలు బొగ్గు ఉత్పత్తి తీసే సమయమని, ఈ సమయం లో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలుగవద్దని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

# పెండింగ్ బిల్లుల పోరాటానికి మద్దతు కోరుతూ ఎమ్మెల్సీ కవితకు వినతిపత్రం

**సూర్య సిరిసిల్ల టౌన్**



సర్పంచులకు రావలసిన పెండింగ్ బిల్లుల పోరాటానికి భవిష్యత్తులో తీసుకునే కార్యక్రమాలకు మద్దతు ఇవ్వాలంటూ ఎమ్మెల్సీ కవితను తాజా మాజీ సర్పంచుల ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర సర్కార్ ఏర్పడి సంవత్సరం గడిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేటికీ సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా కక్ష సాధింపు చర్య సాగిస్తున్నారని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు అక్కెనపల్లి కరుణాకర్ కి మాట్లాడుతూ భవిష్యత్తులో గ్రామాలలో ప్రజల మద్దతు కూడగట్టుకొని, ప్రజా సంఘాల, పార్టీల, సామాజిక ఉద్యమకారుల మద్దతు కూడగట్టుకొని రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేన్నమనేని స్వయంప్రభ, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దుమ్మ అంజయ్య, ప్రధాన కార్యదర్శి తాడేపు ఎల్లం, సలహాదారులు బొజ్జం మల్లేశం, మల్యాల దేవయ్య, కోశాధికారి వన్నమనేని వంశీకృష్ణ రావు, కార్యదర్శులు గాండ్ల సుమతి, పోపు పరుశురాం, ఏనుగుల కేశవరావు, తాడేపు జ్యోతి, కట్కమ్ మల్లేశం, చిందం రమేష్, గుంటి శంకర్, గుడ్ల శ్రీనివాస్, తంపుల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## నర్మాల గురుకుల విద్యార్థినికి కాస్య పథకం

**సూర్య గంభీరావుపేట**




రాష్ట్రస్థాయిలో సీఎం కప్ పోటీలను హన్మకొండలో నిర్వహించగా గంభీరావుపేట మండలం నర్మాల గురుకుల పాఠశాల ఎంపీసీ విద్యార్థిని పి కార్తికేయ 80 మీటర్ల అడిల్స్ విభాగంలో పాల్గొని కాశ్య పథకాన్ని సాధించింది. పథకంతో పాటు రూ. 10వేల ప్రైజ్ మనీని కూడా పొందింది. ఈ సందర్భంగా విద్యార్థినిని ప్రిన్సిపల్ ఎం సృజన పీటీలు భారతి స్వర్ణ రాణి సిబ్బంది అభినందించారు.

## మతసామరస్యాన్ని చాటిన మున్సిపల్ కౌన్సిలర్ దంపతులు

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్ల పట్టణంలోని 32 వ వార్డు కౌన్సిలర్ దంపతులు సీమా బేగం - అక్రమ్‌లు మతసామ రస్యాన్ని చాటుకున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని వార్డు ప్రజలకు వేములవాడ రాజరాజేశ్వర స్వామి లడ్డు ప్రసాదాన్ని ప్రతి ఇంటికి పంపిణీ చేసి భిన్నత్వంలో ఏకత్వాన్ని పాటించి చూపించారు. ముస్లిం సామా జిక వర్గానికి చెందిన మున్సిపల్ కౌన్సిలర్ దంపతులు నూతన సంవత్సర వేళ వార్డులోని ప్రతి ఇంటికి తిరిగి క్యాలెండరులను అందజేయడంతో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వార్డు ప్రజలం దరికీ మంచి జరగాలని ఆకాంక్షిస్తూ వేములవాడ రాజరాజేశ్వర స్వామి లడ్డు ప్రసాదాన్ని కూడా ప్రతి ఇంటికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గోసికే అనిల్, బేతి కరుణాకర్, పడిగే పోచయ్య, అంజాద్, సికిందర్, మసూద్, గణేష్, పవన్, మదు, కమల్ తదితరులు పాల్గొన్నారు.

## గూడెం ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా షాడ అశోక్

**సూర్య ముస్తాబాద్**



గూడెం గ్రామములో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యములో నుతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా శాడా అశోక్, ఉపాధ్యక్షులుగా గుండవేణి ఏళ్ళం, కార్యదర్శిగా ఎల్పుల నర్సయ్య, కోశాధికారిగా పుట్ట రమేష్, రైటర్ గా శాధ ప్రసాద్, కొలాకానీ పెంటం లచయ్య, కార్యవర్గ సభ్యులుగా దుద్దెఢ రమేష్, పంజా శ్రీనివాస్, జంగిట బాలరాజు, బోయిని అశోక్, గుండవేని శ్రీనులను ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది. ఈ కార్యక్రమములో కుల పెద్ద మనిషి దుద్దెడ రాజు, గౌరవ సభ్యులు శడా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన గుండ్లపల్లి నీరజ పూర్ణచందర్

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్ల పట్టణం 17వ వార్డులో లబ్ధిదారులకు మున్సిపల్ కౌన్సిలర్ గుండ్లపల్లి నీరజ పూర్ణ చందర్ గురువారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. వార్డుకు చెందిన వి.రవళికి 12,000, ఎం.శ్వేతకు 15000, కే.లక్ష్మికి 13,500 వంతున విడుదలైన చెక్కులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సహకారంతో తమ వార్డులోని లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. అనారోగ్యానికి గురై ఆసుపత్రుల్లో వైద్యం కోసం ఖర్చు చేసిన వారికి సీఎంఆర్‌ఎఫ్ నిధులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ సందర్భంగా సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సిరిసిల్ల శాసన సభ్యులు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మాజీ కౌన్సిలర్ గుండ్లపెల్లి పూర్ణచందర్, బిఆర్ఎస్ పార్టీ వార్డు అద్యక్షులు పంతం శ్రీనివాస్, వార్డు సభ్యులు గడ్డం సుధాకర్, కొమాకుల ఆంజనేయులు, పంతం రవి, కుడిక్యాల మహేశ్, గజ్జెల్లి సత్యనారాయణ, పంతం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రామోజీపేట పాఠశాల విద్యార్థులందరికీ ఏకరూప దుస్తుల (స్పోర్ట్స్ డ్రెస్) పంపిణీ

**- ఏకరూప దుస్తుల దాత హెచ్ ఎం సుధాకర్ శర్మ**

**సూర్య. ఇల్లంతకుంట**




మండలంలోని రామోజీపేట యుపిఎస్ పాఠశాలలో చదివే విద్యార్థులందరికీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ శర్మ స్పోర్ట్స్‌కు సంబంధించిన ఏక రూప డ్రెస్సలను డ్రెస్సులు కొనుగోలు చేసిగురువారం పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా బి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము రమేష్ హాజరై దుస్తుల పంపిణీని చేశారు. ఈ సందర్భంగా కొమ్ము రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం పాఠశాలలో అందరూ ఒకే విధంగా సమాన స్థాయిలో ఉండాలని దుస్తుల పంపిణీ చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. ధనం అందరికీ ఉంటుందే తప్ప దానం చేసే గుణం కొందరికే ఉంటుందని ప్రభుత్వ బడి అంటే అమ్మ ఒడి అని అలాంటి బడికి సేవ చేయడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. ఉదారతచాటినందుకు పాఠశాల చైర్మన్ శోభారాణి, ఉపాధ్యాయులు వేణు, సంపత్, లావణ్య, నిర్మల, ఊర్మిళ గ్రామస్తులు అభినందించారు.

## సిపిఎం మహాసభ కరపత్రా ఆవిష్కరణ

**సూర్య సిరిసిల్ల టౌన్**



జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ పిలుపు నిచ్చారు. బి.వై.నగర్‌లోని అమృత్లాల్ శుక్లా కార్మిక భవనంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ రాష్ట్ర 4వ మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శితో పాటు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, కోడం రమణ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సూరం పద్మ, అన్నల్దాస్ గణేష్, ఎలిగేటి రాజశేఖర్, దాసరి రూప, తన్నీరు లక్ష్మీరాజం, సందుపట్ల పోచమల్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పక్షాన, కష్టజీవుల హక్కుల కోసం నిరంతరం పోరాడే సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి జిల్లాలో జనవరి 25 నుండి 28 వరకు నాలుగు రోజులపాటు జరగనున్నాయని ఇట్టి మహాసభల జయప్రదానికి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలందరూ తమ వంతు హార్థిక, ఆర్థిక సహాయ సహకారాలు అందించి మహాసభల విజయవంతనికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.

## ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షునిగా రావుల మహిపాల్ రెడ్డి

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం కనగర్తిలోని వాయుధూత ట్రాక్టర్ ఓనర్స్ యూనియన్ అధ్యక్షునిగా రావులపెల్లి మహిపాల్ రెడ్డిని గురువారం ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ట్రాక్టర్ ఓనర్స్ యూనియన్ సభ్యులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా వూరడి గంగరాజు, కోశాధికారిగా బుర్ర శేఖర్, కార్యవర్గ సభ్యులుగా అనుపాటి భూంరెడ్డి, జిల్లెల్ల లక్ష్మారెడ్డి, లింగంపల్లి శంకర్, పుట్ట గోపాల్, సగ్గు నరేందర్ రెడ్డి, సోల్పాటి రాజిరెడ్డి, పులి వెంకటి ఎన్నికయ్యారు.

## బాల్యమిత్రునికి అండగా నిలిచినా స్నేహితులు

**సూర్య గంభీరావుపేట**



చిన్నప్పటినుండి కలిసి చదివిన బాల్య మిత్రునికి అండగా నిలిచిన స్నేహితులు. గంభీరావుపేట మండల కేంద్రంలోని దోసల గూడెం కాలనీకి చెందిన నర్సింలు గత నెల రోజుల క్రితం ప్రమాద వశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడగా అతని శస్త్ర చికిత్స కోసం దాదాపు రూ.50 వేల రూపాయలు ఖర్చు కాగా అతని ఆర్థిక పరిస్థితిని గమనించిన తోటి మిత్రులు తక్షన సహాయం కోసం 15,000/- రూపాయల నగదుతో పాటు 25 కెజీల బియ్యం అందించారు. SSC 2003-2004 సంవత్సరానికి సంబంధించి విద్యార్థులు దాదాపు 20 సంవత్సరాల నుండి సామాజిక సేవలు చేస్తున్నా రు. గతంలో కూడా అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టడానికి ప్రణాలికలు రూపొందిం చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఆశయ్యగారి చంద్రశేఖర్ గౌడ్ సంఘ సభ్యులు ప్రసాద్, నందు, దేవేందర్, భాస్కర్, అజయ్, శంకర్, నాంపల్లి, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## మానాల మున్నూరుకాపు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండలం మానాల గ్రామంలోని మున్నూరుకాపు సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా తిక్క భూమయ్య, ఉపాధ్యక్షులుగా జక్కు మహేష్, ప్రధాన కార్యదర్శిగా జక్కు చిన్నారెడ్డి, కోశాధికారిగా గోలి రవి, సలహాదారుడిగా జూల భూమయ్యలను ఎన్నుకోవడం జరిగిందని సంఘ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు తిక్క భూమయ్య మాట్లాడుతూ మున్నూరుకాపు సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్లకు ప్రయోజనాలు సత్వరం అందిస్తాం

## - జిల్లా ట్రెజరీ అధికారి సీ. హెచ్. సోఫియా

**సూర్య జగిత్యాల**

పెన్షనర్లకు ప్రయోజనాలను సత్వరం అందిస్తున్నామని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతామని జిల్లా ట్రెజరీ అధికారి సీ. హెచ్. సోఫియా అన్నారు. తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు గురువారం జిల్లా ట్రెజరీ అధికారికి పుష్పగుచ్ఛం అందించి 2025 శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పెన్షనర్స్ అసోసియేషన్ 2025 క్యాలెండర్లను,డైరీలను ట్రెజరీ అధికారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ట్రెజరీ అధికారి సోఫియా మాట్లాడుతూ పెన్షనర్స్ సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న హరి ఆశోక్ కుమార్‌ను, వారి సంఘ ప్రతినిధులను అభినందించారు. టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ మా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు



గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి 2025 శుభాకాంక్షలు తెలిపామని, సమస్యలను విన్నవించగా సానుకూలంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్య సేవలు అందించాలని, మార్చి 2024 నుంచి రిటైర్మెంట్ అయిన వారికి జీ.పి.ఎఫ్, గ్రాట్యుటీ, కమ్యూటేషన్, లీవ్ సాలరీ,తదితర ప్రయోజనాలు వెంటనే విడుదల చేయాలని, పెన్షనర్స్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని, తదితర డిమాండ్లను సత్వరం పరిష్కరించాలని ప్రభుత్వంను కోరారు. జిల్లా ట్రెజరీ అధికారి సోఫియా ఆధ్వర్యంలో ఏ.టి.ఓ.మధు కుమార్, ఎస్.టి.ఓ.గణేష్, అసిస్టెంట్ రవిలు, సమస్త ట్రెజరీ కార్యాలయం సిబ్బంది పెన్షనర్స్‌కు, ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు అందిస్తున్న సేవలను హరి ఆశోక్ కుమార్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏ.టీవో.మదుకుమార్, ఎస్టీఓ గణేష్, రవి జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి, ఉపాధ్యక్షులు వెల్మల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు, నాయకులు ఎం.డి.ఇక్బాల్,సయ్యద్ యూసుఫ్, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, ధర్మపురి యూనిట్ అధ్యక్షుడు కండ్లే గంగాధర్, మల్యాల అధ్యక్షుడు ఎం.డి.యాకోబు, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, యాకూబ్ హుస్సేన్, ఎం.డి.జాఫర్, కరుణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల బలోపేతానికి కృషి

## - జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్

**సూర్య జగిత్యాల**

మహిళా సంఘాల సంస్థగత నిర్మాణానికి సెర్ప్ సిబ్బంది కృషి చేయాలని తద్వారా సంఘాలలో పారదర్శకత పెరుగుతుందని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్ అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా సమాఖ్య సమావేశ మందిరములో మండల, గ్రామ మహిళ సమాఖ్యల సర్వ సభ్య సమావేశాల నిర్వహణ, బైలాలో మార్పులు, చేర్పులు, నాయకత్వ లక్షణాలు, మార్పిడి తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. సహకార సంఘాల మాక్స్ ఆక్ట్ చట్టం 1995 ప్రకారం జిల్లా, మండల, గ్రామ సమాఖ్యలు తమ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, తెలంగాణ రాష్ట్ర మాక్స్ ఆక్ట్




ప్రకారం ప్రస్తుతం కార్యక్రమాలు నిర్వహించేలా కొన్ని బైలాలో మార్పులు, చేర్పులు చేయడం జరిగిందని, ఇందుకోసం రాష్ట్ర స్థాయిలో శిక్షణ తరగతులు నిర్వహించినారని, అట్టి శిక్షణ పొందిన సిబ్బంది ఈరోజు జిల్లా స్థాయిలో ఇవ్వడం జరుగుతుందని, సెర్ప్ సిబ్బంది ఇట్టి శిక్షణ పొందిన తర్వాత మండల, గ్రామ సంఘాలలో ఆడిట్ అయిన తర్వాత, అట్టి ఆడిట్ నివేదికలతో బైలా ప్రకారం, గ్రామ సంఘాల్లో, మండల సమాఖ్యలల్లో సర్వ సభ్య సమావేశాలు నిర్వహించెలా చూడాలని, జిల్లా నుండి లేదా మండలాల ప్రత్యేక పరిశీలకుల ఆధ్వర్యంలో కొత్త బైలా ప్రకారం స్వశక్తి సభ్యుల ఈ.సి.సభ్యులు, ఆఫీస్ బేరర్ల ఎంపిక, కాలపరిమితి, నియమాలు, నిబంధనలు తదితర అంశాలను అమలు పరిచేలా చూడడం జరుగుతుందని అన్నారు. జిల్లా సెర్ప్ ఆదనపు ప్రాజెక్టు డైరెక్టర్ చరణ్ దాస్, శిక్షకులు డిపియం మానిక్ రెడ్డి, ఇతర డిపియంలు విజయభారతి, మల్లేశం, వెంకటేష్, వనజలతో పాటు అన్ని మండలాల ఎపియంలు, డి.యం.జి లు, సి.సీ.లు, యం.సి.సి.లు, జిల్లా సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## హెడ్ కానిస్టేబల్ రాములుకు ఉత్తమ సేవా పతకం

**సూర్య, జగిత్యాల**

జగిత్యాల జిల్లా పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించినందుకుగాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవా పతకాలకు ప్రకటించింది. జగిత్యాల జిల్లాలో 8 మంది పోలీసులకు ఉత్తమ సేవా పథకాలకు ఎంపికయ్యారు. పోలీస్ శాఖలోని వివిధ విభాగాలలో పని చేస్తున్న రాష్ట్ర పోలీసులకు




(లా అండ్ ఆర్డర్, ఇంటలిజెన్స్, ఎస్బి, ఎస్ ఐ బి, ఐటీ సెల్, సీఐడి) అధికారులు, సిబ్బందిని హెూం శాఖ ఎంపిక చేయాగ జగిత్యాల డీఎస్పీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న రాములు (హెచ్.సి 136 )కు ప్రభుత్వం అందజేసే ఉత్తమ సేవా పతకంతోపాటు రూ.30 వేల నగదు రివార్డుకు ఎంపికయ్యారు. విధినిర్వహణలో హెడ్ కానిస్టేబుల్ రాములు విధినిర్వహణలో అంఖితభావం తో పనిచేస్తుండడం వృత్తిలో నిబద్దత,ఉత్తమ ప్రతిభ కనబర్చడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం రాములును ఈ పతకానికి ఎంపిక చేశారు.రాములు ఉత్తమ సేవా పతకానికి ఎంపిక కావడం పట్ల జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జగిత్యాల డీఎస్పీ రఘు చందర్,జగిత్యాల పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు వేణుగోపాల్, కృష్ణా రెడ్డి, నీలం రవి, రాంనర్సింహరెడ్డిలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, శుభాకాంక్షలు తెలియజేసారు.

## జాతీయ భద్రతమాసోత్సవాలు

**సూర్య-కోరుట్ల**



కోరుట్ల బస్ డిపోలో గురువారం జాతీయ భద్రత మాసోత్సవాలు-2025 కార్యక్రమంను కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వ ర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల డి.టి.ఓ శ్రీనివాస్, మెట్‌పల్లి డిపో మేనేజర్ దేవరాజ్ హాజరైనారు. జగిత్యాల డి.టి.ఓ శ్రీనివాస్ మాట్లా డుతూ రోడ్డు ప్రమాదాల నివారణ, సెల్ఫోన్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, అలాగే చిన్నపిల్లలకి బైక్లు ఇస్తే వాళ్లు చేసే ప్రమాదాల వల్ల వాళ్ళ తల్లిదం డ్రులకు శిక్షలు తగు సూచనలు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆఫీస్ డిప్యూటీ సూపర్డెంట్ ఫైనాన్స్ బాబు అలాగే డ్రైవర్లు గ్యారేజీ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్సీ, విప్

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని చిన్న కొల్వాయి గ్రామంలో ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని గురువారం నాడు కరీం నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రభుత్వ విప్పు లక్ష్మణ్ కుమార్‌తో కలిసి సందర్శించారు.ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిల్లలతో వారి భోజన సదుపాయాలతో పాటు మౌళిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు 2 టాయిలెట్స్ ఉన్న వాటిని మరమ్మత్తులు చేయించాలని కోరారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు.

## గెజిటెడ్ అధికారుల క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం 2025 క్యాలెండర్‌ను గురువారం కలెక్టర్ సత్య ప్రసాద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్య ప్రసాద్,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు గౌతమ్ రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ బి ఎస్ లతలకు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కందుకూరి రవిబాబు, గౌరవాధ్యక్షులు హనుమంతరావు, అసోసియేటెడ్ ప్రెసిడెంట్ అరిగల అశోక్, బద్ధం రాజేందర్ రెడ్డి, కోశాధికారి గణేష్, ఉపాధ్యక్షులు విజేందర్, లావణ్య, జలంధర్ రెడ్డి, గొడిశేల్ అశోక్ రాజ్, అత్తినేని శ్రీనివాస్, తిరుపతి నాయక్, పద్మారావు, సిరాజ్, నవీన్, డాక్టర్ శ్రీనివాస్, గెజిటెడ్ అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**సూర్య, జగిత్యాల**



జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ సత్య ప్రసాద్‌ను గురువారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంటా రాయికల్ మున్సిపల్ చైర్ పర్సన్ ఉన్నారు.

## ఆర్టీసీ బస్సులో శబరిమల యాత్ర సురక్షితం

**సూర్య- కోరుట్ల**



టీజీఎస్ ఆర్టీసీ కోరుట్ల డిపో మేనేజర్ కార్యాలయంలో కోరుట్ల పట్టణంలోని కంఠేశ్వర సేవా సమితి సాయిరాం గురు స్వామి, వెంకటేశ్వర రావు, శంకర్ గౌడ్ గురు స్వాములు వారి బృందంతో సమావేశం ఏర్పాటు చేసుకొని టీ.జి.ఎస్ ఆర్టీసీ శబరిమల యాత్ర బస్సు చాలా సౌకర్యంగా, సుఖవంతంగా ఉంటుందని ఆర్టీసీ ప్రయాణం సురక్షితం - సుఖవంతం- శుభప్రదం అని టీజీఎస్ ఆర్టీసీ కోరుట్ల డిపో బస్సును శబరిమల యాత్రకు కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్‌ఆధ్వర్యంలో బుక్ చేసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో అకౌంట్స్ డిప్యూటీ సూపర్డెంట్ బాబు, కంట్రోలర్ నీలగిరి కిషన్ రావు, కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రమేష్, మెకానిక్ పండిత్ లక్ష్మీనారాయణ స్వాములు పాల్గొన్నారు.

## జిల్లా వైద్యాధికారికి శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు

**సూర్య జగిత్యాల 06**




నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ ను టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఎం నాగేందర్ రెడ్డి సెక్రటరీ అమరేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాధ్యక్షులు మహమూద్, ట్రెజరర్ షహీద్ బాబా మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

**- నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వైద్య ఆరోగ్య సిబ్బంది**

నూతన ఆంగ్ల సంవత్సరానికి పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరఫున కార్యాలయ సిబ్బంది జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్‌ను కలిసి పుష్పగుచ్ఛనందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపర్నెంట్ నర్సింగ్ రాజ్, ఎన్ హెచ్ ఎం డి పి ఓ రవీందర్, ఏ ఎం ఓ సత్యనారాయణ, ఆరోగ్య విస్తీర్ణ అధికారులు రాజేశం, శ్రీధర్, రాం కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్లు రమణ, భూమేశ్వర్, శంకర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



## నగరంలో జరిగే అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కండి

### - రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని**



రామగుండం నగరంలో జరుగుతున్న అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని స్థానిక శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కోరారు. ఈ మేరకు గురువారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని ఆరవ డివిజన్ సప్తగిరి కాలనీ, ఐబి కాలనీలలో టియుఎఫ్ఐడిసి నిధులు రూ.6.2 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, కల్వర్ట్, వరద నీటి కాలువల నిర్మాణాలకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో ఏడాది కాలంలో దాదాపు రూ.300 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, మరో రూ.200 కోట్ల విలువైన పనులు టెండర్ దశలో ఉన్నాయని తెలిపారు. సుమారు రూ.40 వేల కోట్ల అంచనా వ్యయంతో రామగుండంలో పవర్ ప్రాజెక్ట్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, గడిచిన 25 ఏళ్లలో రామగుండం ప్రాంతం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి అభివృద్ధి పథంలో నడిపించి పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా కృషి చేయడం జరుగుతుందని వివరించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సప్తగిరి కాలనీ మరో మారు ముంపుకు గురి కాకుండా వరద నీటి కాలువ నిర్మాణం చేపడుతున్నామని, కాలువలోకి చెత్త చేరకుండా ప్రక్కన పాత్ వే ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధికి ప్రజలతో పాటు ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ (ఎఫ్ఎసి) జె.అరుణ శ్రీ, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బాల రాజ్ కుమార్, నాయకులు పాతపల్లి ఎల్లయ్య , నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఉన్నతాధికారులు శివానంద్, రామన్, హనుమంత్ నాయక్ పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగి కంపెనీ భవిష్యత్‌కు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలి

### - పని గంటలను మెరుగుపరచుకోవాలి - సింగరేణి ఉద్యోగులకు సీఎండీ నేనావత్ బలరాం నాయక్ పిలుపు

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణిలో పని చేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగికి సమాజంలో మంచి గౌరవం, గుర్తింపు లభిస్తున్నాయని మనల్ని ఉన్నత స్థాయిలో నిలబెడుతున్న సంస్థ భవిష్యతే ప్రతీ ఒక్కరికీ ప్రథమ ప్రాధాన్యం కావాలని సీఎండీ నేనావత్ బలరాం నాయక్ అన్నారు. సింగరేణి ఉజ్వల భవిష్యత్ కోసం ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన 8.00 గంటల పాటు అంకితభావంతో పని చేయాలన్నారు. నూతన సంవత్సరం నేపథ్యంలో గురువారం సింగరేణి భవన్‌లో ఉద్యోగులందరినీ ఉద్దేశించి సీఎండీ నేనావత్ బలరాం నాయక్ మాట్లాడారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులందరికీ కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఏడాదిలో సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు ప్రతి ఒక్కరూ శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు. ఉద్యోగుల పనితీరుపై పూర్తిస్థాయిలో మదింపు ఉంటుందని, పనిచేసే వారికి తగిన గుర్తింపు, నిర్లక్ష్యంగా ఉండే వారి పట్ల కఠిన చర్యలు ఉంటాయన్నారు. రక్షణ, నాణ్యతతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదక సాధించాలని, ప్రతి ఒక్కరు వారికి కేటాయించిన విధులను బాధ్యతతో నిర్వర్తించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్, జీఎం కో-ఆర్డినేషన్ ఎస్ డి.ఎం. సుభాని,మార్కెటింగ్ జీఎం రవి ప్రసాద్, సోలార్ జిఎం సూర్యనారాయణ రాజు పాల్గొన్నారు.

## నవ చైతన్య యూత్ అధ్యక్షునిగా ముస్కు(దండ)రాములు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధిలో గల ఊషన్నపల్లిలో నవ చైతన్య యూత్ సంఘం అధ్యక్షుడిగా ముస్కు రాములు (దండ)ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ప్రతి సంవత్సరం లాగానే కొత్త సంవత్సరం మొదటి రోజు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుంది. 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2025 సంవత్సరంలో నూతన కార్యవర్గానికి స్వాగతం పలికారు. ఎన్నికల అధికారిగా అనుముల రాజు వ్యవహరించారు. మొదటగా యూత్ అధ్యక్షులుగా ముస్కురాములును సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ తర్వాత ఉపాధ్యక్షులుగా ముస్కు అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా అనుముల బుచ్చయ్య, సహాయ కార్యదర్శిగా ముస్కు బుచ్చయ్య, కోశాధికారిగా ముస్కుఅశోక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన అధ్యక్షులు ముస్కు రాములు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి యూత్ సభ్యులం అందరం కలిసి వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, నిరుపేదలకు బియ్యం, నిత్యవసర సరుకులు అందించామన్నారు. అలాగే కరోనా సమయంలో ప్రజలకు ఎన్నో సేవలు చేశామని, రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తా_మన్నారు. అధ్యక్షులుగా నియమించిన సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ తనపై నమ్మకంతో అధ్యక్ష బాధ్యత ఇచ్చినందుకు తన వంతు సహాయ సహకారాలు యూత్ సభ్యులకు, గ్రామ ప్రజలకు అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## లక్ష డప్పుల వెయ్యి గొంతుకల కార్యక్రమ మండల అధ్యక్షుడిగా బర్ల తిరుపతి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ఎమ్మార్పీఎస్ కళాకారుల లక్ష డప్పులు వెయ్యి గొంతుకల మండల కార్యవర్గాన్ని లక్ష డప్పులు వెయ్యి గొంతుకల ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ భరత్ ఆధ్వర్యంలో మండల ఎమ్మార్పీఎస్ కళాకారుల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా బర్ల తిరుపతి, ఉపాధ్యక్షులుగా అంబాల సతీష్, కార్యదర్శిగా సిరికొండ కొమురయ్య, ప్రధాన కార్యదర్శిగా పాల శంకర్, కోశాధికారిగా మహేందర్,ప్రచార కార్యదర్శిగా మొగిలి తిరుపతితోపాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తమ ఎన్నికకు కృషి చేసిన ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా లక్ష డప్పులు, వెయ్యి గొంతుక ఇంచార్జ్ భరత్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో నిర్వహించబోయె లక్ష డప్పులు వెయ్యి గొంతుకల కార్యక్రమానికి మండలంలోని ఆయా గ్రామాల ఎమ్మార్పీఎస్ కళాకారులను ఏకదాటికి తీసుకు వచ్చి తమ హక్కుల సాధన కోసం డప్పులు కొట్టబోతున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పోరాడుతున్నారని ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ కళాకారుల తరపున డప్పులతో ప్రదర్శన నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కళాకారుల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాల ఉత్సవాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలో సగర సంఘం (ఉప్పరి) కుల బాంధవుల పోచమ్మ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పుల్ల మధ్య డిజె సౌండ్ మోతల మధ్య మహిళ పూనకాలు, నృత్యాల మధ్య కన్నుల పండువగా కొనసాగింది. బోనాలతో ఊరేగింపు చేశారు.

## సమ్మె బాట పట్టిన సివిల్ సప్లై హమాలీలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెంచిన రేట్లు చెల్లించాలంటూ పెద్దపల్లి సివిల్ సప్లై గోదాంలో పనిచేస్తున్న హమాలీలు సమ్మె బాట పట్టారు. 2024 అక్టోబర్ నెలలో అధికారులతో జరిగిన చర్చల్లో హమాలీ రేట్లు పెంచడానికి అంగీకారం కుదిరినా 3 నెలలుగా పెంచిన రేట్లు చెల్లించడం లేదని హమాలీ తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై హమాలీ యూనియన్ పెద్దపల్లి అధ్యక్ష, కార్యదర్శులు కదారి తిరుపతి, కదారి నరేష్ తెలిపారు. పెంచిన రేట్లను చెల్లించాలని అనేక సార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోవడంతో సమ్మె నోటీసు అందజేసి ఆందోళన చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఒప్పందం ప్రకారం పెంచిన హమాలీ రేట్లను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. గోదాం ముందు గురువారం భైఠాయించి నిరసన దీక్ష చేశారు. దీక్షను ఏఐటియుసి నాయకులు కదారి సునీల్, పూసాల రమేష్ ప్రారంభించి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో హమాలీ యూనియన్ ఉపాధ్యక్షుడు బూతుర్కి పోషమల్లు, నాయకులు ధర్ని సతీష్, బెల్లపు శ్రీనివాస్, పెసరి లింగయ్య, నర్ర సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివరాహస్వామి దేవాలయంలో కల్యాణోత్సవ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఆదివరాహస్వామి క్షేత్రం ఆవరణలోని కళ్యాణ మండపంలో స్వామి వారితో భూదేవి, శ్రీదేవిల కళ్యాణోత్సవం వేడుక కన్నుల పండువగా జరిగింది. స్వామి వారి శ్రవణ నక్షత్రం రోజున ప్రతి నెల మాస కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం స్వామి వారి కల్యాణోత్సవం కార్యక్రమాన్ని పురోహితులు వేద మంత్రోచ్ఛరణల మధ్య వైభవంగా నిర్వహించారు.

## 4న లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఈ నెల 4న శనివారం లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అంధుల ఆశాజ్యోతి లూయిస్ బ్రెయిలీ 216 జయంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 4న శనివారం రోజున ఉదయం 11 గంటలకు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దివ్యాంగులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు.

## రెండు కోట్ల 72 లక్షల కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

**సూర్య మంథని**



తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు నియోజకవర్గంలో రెండు కోట్ల 72 లక్షల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను మంత్రి క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. మంథని నియోజకవర్గంలో 443 చెక్కుల గాను సీఎంఆర్ఎఫ్ 288, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ 155 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.మంథని నియోజకవర్గంలోని పలు ఆస్పత్రిలలో అనారోగ్యంతో చికిత్స పొంది సహాయం కొరకు మంత్రి క్యాంప్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారికి ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వీరికి ప్రభుత్వం నుండి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేపించారు. పై చెక్కులను మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు వారి ప్రభుత్వ వ్యక్తిగత సహాయకులు ఆకుల చంద్రశేఖర్ వారికి మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఈ చెక్కులు అందజేశారు.

# పటేల్ క్రికెట్ లీగ్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ

సూర్య జగిత్యాల



మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం పటేల్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పటేల్ క్రికెట్ లీగ్ పోటీల పోస్టర్‌ను గురువారం జగిత్యాల ప్రెస్ క్లబ్ ఆవరణ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ ఫోరమ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు రమేష్ పటేల్ వంగల మాట్లాడుతూ క్రీడలు యువతలో సానుకూల ఉత్సాహాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఈ టోర్నమెంట్ యువకుల ప్రతిభను వెలికితీయటానికి వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు.మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం, పటేల్ యూత్ ఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం, పటేల్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించ బడుతోందన్నారు. ఈ పోటీలు క్రీడాభివృద్ధికి తోడ్పాటుగా, యువతలో ఐక్యతను పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనవరి 10, 11, 12 తేదీలలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ కళాశాల గ్రౌండ్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే విజేతలకు నగదు బహుమతులు ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మాజీ డైరెక్టర్ జిల్లా నాయకులు దావా సురేష్ పటేల్, జిల్లా బి సి సంఘ నాయకులు ముషిపట్ల లక్ష్మీనారాయణ పటేల్, మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర కమిటీ మెంబెర్స్ ఎర్రం చందన్ కుమార్, పాము సత్యనారాయణ పటేల్, సిద్ది దశరథం పటేల్, కౌన్సిలర్లు చుక్క నవీన్ పటేల్, తోట మల్లికార్జున్ పటేల్, వర్తక వ్యాపార సంఘం అధ్యక్షులు దీటి అంజయ్య పటేల్, కల్యాణ మండపం అధ్యక్షులు బండారి రాజుకుమార్ పటేల్, వేములవాడ సత్రం ఉపాధ్యక్షులు సిరిపురం రాజేశం పటేల్, జిల్లా ఫోరమ్ ప్రధాన కార్యదర్శి సీపతి శ్రీనివాస్, జర్నలిస్టులు తోట హన్మయ్య పటేల్, సంపత్ పటేల్, కరీంనగర్ మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస పటేల్, సుగుణాకర్ పటేల్, శ్రీనివాస్ పటేల్, దీటి వెంకటేష్ పటేల్, తార టెక్ రాచకొండ నాగరాజు పటేల్, చెట్ల మనోహర్, జంగిలి శశి, ఏనుగుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా పనులు పూర్తి చేయాలి

**- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

సూర్య జగిత్యాల



అభివృద్ధి పనులు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. జగిత్యాల పట్టణం, రాయికల్ పట్టణంలో మిషన్ భగీరథ, అమృత్ 2.0 అభివృద్ధి పనులపై గురువారం సమీక్ష నిర్వహించారు. జగిత్యాల, రాయికల్ పట్టణములోని అన్ని వార్డులలో జగిత్యాల పట్టణ నుకపల్లి అర్బన్ హౌసింగ్ కాలని లో డబల్ బెడ్ రూం ఇండ్లకు మిషన్ భగీరథ,అమృత్ 2.0 కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులపై, పబ్లిక్ హెల్త్ ఈ ఈ,డి ఈ, ఏ ఈ లతో సమీక్ష సమావేశం నిర్వహించి పనుల పురోగతిని తెలుసుకొని,పనులు త్వరిత గతిన ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని, ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని రాబోయే వేసవి కాలం లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులు, ప్రజా ప్రతినిధులపై ఉందని, ఎప్పటికప్పుడు పనుల పురోగతిని పరిశీలిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ చిరంజీవి, ఈ ఈ లు సంపత్ రావు, శేఖర్ రెడ్డి, డి ఈ లు, ఏ ఈ లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోళ్ళవాగు ప్రాజెక్టును పరిశీలించిన ఎమ్మెల్సీ, విప్

సూర్య బీర్పూర్



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని రోళ్ళవాగు ప్రాజెక్టును ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని డి ఈ చక్రు నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా తాత్కాలిక ప్రాతిపదికన నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## చేనేత ఐక్య వేదిక మండల అధ్యక్షుడిగా వెంకట రమణ

సూర్య పెగడపల్లి



తెలంగాణ చేనేత ఐక్య వేదిక మండల అధ్యక్షుడిగా బతికేపల్లి గ్రామానికి చెందిన ఎలగొండ వెంకట రమణ ను నియమిస్తున్నట్లు ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు సిరిసిల్ల సురేష్ నేత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం చేనేత ఐక్య వేదిక క్రమశిక్షణ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల గంగ మల్లేశం నియామక పత్రాన్ని అందజేశారు. చేనేత ఐక్య వేదిక మండల యువజన విభాగం అధ్యక్షుడు గా నందగిరి గ్రామానికి చెందిన పన్నాటి గంగాధర్ ను నియమించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షుడిగా నియామకం అయిన వెంకట రమణ మాట్లాడుతూ అధ్యక్షుడిగా నా నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు సిరిసిల్ల సురేష్, చేనేత ఐక్య వేదిక క్రమశిక్షణ రాష్ట్ర అధ్యక్షుడు,మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు గాజుల గంగ మల్లేశం గారి కి కృతజ్ఞతలు తెలుపుతూ మండల వ్యాప్తంగా పద్మశాలిల ఐక్యతకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

## వీడీసీ చైర్మన్‌గా చిన్న పోతన్న

కోరుట్ల రూరల్





కోరుట్ల మండలం ధర్మారం గ్రామంలో గురువారం గ్రామసభ నిర్వహించి నూతన గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ గా మూత చిన్న పోతన్న, క్యాషియర్‌గా పోతర్ల మహేష్, వైస్ చైర్మన్గా పుంద్ర మహేష్‌లను ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగ మోహన్, నర్సారెడ్డి, లక్ష్మణ్, గంగాధర్, అజిత్, రాజు, ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులకు మాజీ ఉపసర్పంచ్ రంజిత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎరువుల దుకాణంలో రిజిస్టర్లు, బిల్లు బుక్కులు ఉంచాలి

**- మండల వ్యవసాయాధికారి యోగిత**

సూర్య-కథలాపూర్



ఎరువుల దుకాణాలలో ప్రతి ఒక్క ఫర్టిలైజర్ డీలర్ రిజిస్టర్లు, బిల్లు బుక్కులు, వో ఫామ్స్ అందుబాటులో ఉంచాలని మండల వ్యవసాయాధికారి యోగిత సూచించారు. గురువారం మండల కేంద్రంలోని గ్రోమోర్ కేంద్రం, తక్కల్లపల్లి-ప్రవల్లిక ఫర్టిలైజర్, పి ఎ సి ఎస్-చింతకుంట, బాలాజీ ఫర్టిలైజర్-అంబారీ పేట ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. పెస్టి సైడ్ మందులకు సంబంధించి రిజిస్టర్లు, బిల్లు బుక్కులు, వో పామ్స్ ఉంచాలని, దుకాణంలో శుభ్రత పాటించాలని, లేకపోతే వారిపై తక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన జిఎం

సూర్య సెంటినరీ కాలనీ



రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్‌ని క్యాంప్ ఆఫీస్ నందు ఆర్జీ–2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు ఆర్జి 2 ఏరియాకు సంబంధించిన అభివృద్ధి పనులపై చర్చించారు. వారి వెంట సివిల్ డీజీఎం ధనుంజయ, జేఈ రాధాకృష్ణ ఉన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ....

సూర్య-పెద్దపల్లి రూరల్



పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్. విజయ రమణారావు నివాసగృహములో ఐటిఐ గ్రౌండ్ పెద్దపల్లి వాకర్స్ అసోసియేషన్ 2025సంవత్సరపు నూతన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే చేతుల మీదగా ఆవిష్కరించారు. అధ్యక్షులు కొట్టే లక్ష్మయ్య ఆధ్వర్యంలో సభ్యులు ఎమ్మెల్యేను వాకింగ్ ట్రాక్ అభివృద్ధి చేయాలని కోరగా మున్సిపల్ కమిషనర్‌తో గ్రౌండ్ను సందర్శించి వాకర్స్‌కు అనుకూలంగా ట్రాక్ చేయిస్తానని హామీ ఇచ్చారు. క్యాలెండర్ ఆవిష్కరణలో ఏ వెంకటరెడ్డి వాకర్ ఇంటర్నేషనల్ జిల్లా కోఆర్డినేటర్,అసోసియేషన్ కార్యదర్శి సిహెచ్ రాజమల్లు, ఉపాధ్యక్షులు గుంటి కుమారస్వామి, సలహాదారులైన కొమ్ము సుధాకర్, సిహెచ్ కొమురయ్య కార్యవర్గ సభ్యులైన ఏలువాక రమేష్, వేముల రాజమౌళి,బండ మల్లన్న, గుజ్జుల కుమార్, పిడుగు సంపత్‌లు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సన్మానాలు

సూర్య సెంటినరీ కాలనీ



నూతనంగా ఏర్పడిన మండలాలలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు (పీఏసీసీ) ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచనలో ఉంది. ఈ క్రమంలో నూతనంగా ఏర్పడిన రామగిరి మండలంలో ఒక సంఘం ఏర్పాటు పై కరీంనగర్ లో కేడీసిసి బ్యాంకులో గురువారం ఆ బ్యాంకు అధ్యక్షుడు కొండూరు రవీందర్ రావు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కమాన్ పూర్ పిఏసిసి చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, వైస్ చైర్మన్ చిందం తిరుపతి, డైరెక్టర్లు సైండ్ల సత్యనారాయణ (కలవచర్ల), అద్దాల చంద్రయ్య(గుండారం), ఉదరి నరేష్ (బేగంపేట), సీఈఓ తిమ్మరాజు సంతోష్ తదితరులు హాజరయ్యారు. తమ అభిప్రాయాలను వెల్లడించారు.

## కలెక్టర్‌కు నూతన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా టీజీవో అసోసియేషన్

సూర్య సెంటినరీ కాలనీ



పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు, అడిషనల్ కలెక్టర్ వేణు, లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీకి టీజీవో జిల్లా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, అంతర్గాం తహసీల్దార్ తూమ్ రవీందర్ పటేల్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట సెక్రటరీ బ్రహ్మానంద రెడ్డి, ట్రెజరర్ కరుణాకర్, వైస్ ప్రెసిడెంట్ కుమార్, ఆఫీస్ సెక్రటరీ శంకర్ యాదవ్, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి పంటకు వెంటనే నీటిని విడుదల చేయాలి

**- ఎస్సారెస్పీ ఈ ఈ కార్యాలయంలో ప్రజాసంఘాల వినతి**

సూర్య మంథని



గుండారం రిజర్వాయర్ నుండి యాసంగి పంటకు వెంటనే నీటి విడుదల చేయాలని ఎస్సారెస్పీ ఈ ఈ కార్యాలయంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.మంథని ప్రాంతం వ్యవసాయం పైఆధారపడి ఉందని,వ్యవసాయాన్ని నమ్మి రైతులు యాసంగి పంటను మొదలు పెట్టారని, ఎస్సారెస్పీ నుండి నీటిని విడుదల చేయకుంటే రైతులు పంటలు నష్టపోయే అవకాశం ఉందని, గుండారం రిజర్వాయర్ నుండి వెంటనే నీటిని విడుదల చేయాలని ఈ వినతి పత్రంలో వారు తెలియజేశారు. యాసంగి పంట సీజన్ ప్రారంభం అయింది కాబట్టి సంబంధిత అధికారులు నీటి విడుదలపై దృష్టి సారించి మంథనిలో వ్యవసాయంపై ఆధారపడ్డ రైతులకు నీటిని అందించాలని, ఇట్టి సమస్యపై రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని, వేసంగి పంట చేతికి వచ్చే విధంగా మంథని ప్రాంత చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఎస్సారెస్పీ కార్యాలయ ఈ ఈ ని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, కెవిపిఎస్ మండల బాధ్యులు మంథని లింగయ్య, వ్య.కా.స జిల్లా ఉపాధ్యక్షుడు బావు రవి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల సురేష్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గొర్రెంకల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## హై వే భూములకు ట్రెంచ్ తవ్వకుండా అడ్డుకున్న రైతులు

సూర్య సెంటినరీ కాలనీ



రామగిరి మండలం ఆదివారం పేట గ్రామంలో నేషనల్ హైవే భూములలో ఎలాంటి పనులు చేయవద్దని గురువారం రైతులు పనులను అడ్డుకున్నారు. హైవే పనులు త్వరలో ప్రారంభం అవు తున్న క్రమంలో ట్రెంచ్ కొట్టాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాలతో తహసీల్దార్ బోర్కర్ రాంచందర్ రావు ఆధ్వర్యం లో ఆర్ఐ కె.మహేష్, రవిశంకర్ లు, పలువురు పోలీసులు వెళ్లగా రైతులు అడ్డుకున్నారు. తమకు నష్టపరిహారం వచ్చే వరకు పనులు జరగనివ్వమని రైతులు అడ్డుకున్నారు.

# ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ చేసిన ఉపవైద్యాధికారి

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రులను రిషిక పిల్లల హాస్పిటల్, వనిత స్కిన్ క్లినిక్ లను డిప్యూటీ డిఎంహెచ్వో ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వార్డులను ఫార్మసీ రూములను తనిఖీ చేసి ఆసుపత్రుల్లో అందుతున్న సేవలు గురించి ఆరా తీశారు. పేషెంట్స్‌కు సరైన సౌకర్యాలు కల్పించాలని వారికి ఎటువంటి ఇబ్బందులకు గురి చేయరాదని సూచించారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించకూడదని, ప్రభుత్వ నిబంధనలకు లోబడి వైద్యం అందించాలని, ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని



ఆసుపత్రి ప్రతినిధులను హెచ్చరించడం జరిగింది. అలాగే ధర్మారం పల్లె దవాఖానను తనిఖీ చేయడంతో పాటు ధర్మారంలో జరుగుతున్న వందరోజుల టీబీ నిక్షయ్ శిబిర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించడం జరిగింది. టిబి నిక్షయ్ శిబిర్ కార్యక్రమాలు తప్పనిసరిగా చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. సమయపాలన పాటించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని ఒకవేళ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని వైద్య సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ విజయ్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యాం నాయక్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్ అరుణ, టిబి సూపర్వైజర్ దేవేందర్ రెడ్డి, ల్యాబ్ సూపర్వైజర్ చదువు కిరణ్, ఏఎన్ఎం కవిత తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యగులకు ఉచిత టెట్ కోచింగ్

**- నెల రోజులపాటు ఉచిత కోచింగ్ - స్టడీ మెటీరియల్ పంపిణీ - ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్రెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

వివిఎస్ఆర్ క్లాసెస్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న 350 మందికి బిఈడ్, డీ ఈడ్ అభ్యర్థులకు ఉచిత టెట్ కోచింగ్ అందజేసినట్టు పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్రెడ్డి స్పష్టం చేశారు. గురువారం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ ఉచిత కోచింగ్ ముగింపు సందర్భంగా నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు బాసటగా



నిలిచేందుకు వివిఎస్ఆర్ క్లాసెస్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ నిర్వహించామని వెల్లడించారు. డిసెంబర్ 04 నుండి 30 రోజుల పాటు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిపుణులైన అధ్యాపకులచే శిక్షణ తరగతులను నిర్వహించామని పేర్కొన్నారు. ఈ ఉచిత తరగతులకు ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్ మెదక్ అదిలాబాద్ జిల్లాల నుండి పెద్ద ఎత్తున నిరుద్యోగ యువత హాజరై ఉచిత క్లాసులను సద్వినియోగం చేసుకున్నారని వెల్లడించారు.



# పట్టభద్రుల శ్రేయస్సే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నా

**- పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పట్టభద్రుల శ్రేయస్సే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నాననిపట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు. ఎమ్మెల్సీ ప్రచార కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లాలో ఉన్న పట్ట బద్రులను కలిసిమద్దతు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టభద్రులతో మాట్లాడుతు ప్రైవేట్ పాఠశాలలకు సంరక్షణ చట్టం అవసరం ఉందని దీనికోసం 2018 లోనే రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి ప్రైవేట్ బిల్లు పెట్టించామని తదనంతరం వచ్చిన గవర్నమెంట్ దానిని పట్టించుకోక మరుగున పడేసిందని ప్రశ్నించే గొంతుకను మండలికి



పంపిస్తే తిరిగి ప్రైవేటు బిల్లు కై కృషి చేస్తానని అన్నారు. ప్రైవేటు ఉపాధ్యాయులకు కనీస వేతనములుకై కృషి చేస్తానని అన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇన్సూరెన్స్ మంజూరు కై కృషి చేస్తానన్నారు. జాబ్ క్యాలెండర్ అమలుకై కృషి చేస్తానన్నారు. ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదలకాక చాలా కాలేజీలో మూతపడే స్థితిలో ఉన్నాయని ఫిజ్ రియంబర్స్మెంట్ విడుదలకు కృషి చేస్తానన్నారు. 22 సంవత్సరాలుగా ప్రజా సమస్యల కొరకు ప్రజాసేవకై పని చేస్తున్నానని అన్నారు. పట్టభద్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే నాయకుడిలా కాకుండా సేవకుడిలా పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు కరీంనగర్ జిల్లా ట్రస్మా ఉపాధ్యక్షులు పచ్చునూరి సురేందర్ వివిధ పాఠశాల కరస్పాండెంట్లు పండుగ రమేష్, అనంతుల శ్రీనివాస్ కరీంనగర్ జిల్లా ట్రస్మా బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. ప్రసన్న హరికృష్ణ పర్యటన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణంలో మెదక్-నిజామా బాద్-అదిలాబాద్-కరీంనగర్ పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. ప్రసన్న హరికృష్ణ అసిస్టెంట్ ప్రొఫెసర్ (రిజైన్డ్) పర్యతించారు. పర్యటనలో భాగంగా ఉదయం మహాత్మా జ్యోతిబా



పూలే గ్రౌండ్ (సర్కస్ గ్రౌండ్) మార్నింగ్ వాకర్స్‌తో ముఖాముఖి, పట్టణంలోని పలు పాఠశాలల, కళాశాలల యాజమాన్యం, స్టాఫ్‌ను కలిసి వారికి ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత కల్పించడం వంటి అతి ముఖ్యమైన విషయాల ఆవశ్యకతను ప్రస్తావిస్తూ, ఇట్టి విషయాలను గవర్నమెంటు దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించడంలో ముందు వుంటానని తెలియజేయడం జరిగింది. జరగబోయే ఎన్నికల్లో మీ వాడిగా, మీ కుటుంబ సభ్యుడిగా నన్ను ఆశీర్వదించి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్‌లో నాకు మొదటి ప్రాధాన్యత ఓట్ వేసి, వేయించి నన్ను ఆశీర్వదించవలసిం దిగా కోరారు. ఇట్టి



కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపల్స్, స్టాఫ్, పట్టణ ప్రముఖులు, ప్రసన్న హరికృష్ణ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ నాయకులకు సన్మానం

**సూర్య, హుజురాబాద్**

ఇటీవల జరిగిన కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఎన్నికలలో గెలుపొందిన పలువురు నాయకులకు



గురువారం రాత్రి హుజు రాబాద్ పట్టణంలోని తాజ్ హెూటల్ లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాజీపేట శ్రీనివాస్ ఆధ్వర్యంలో సన్మానం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అన్ని వర్గాలను ప్రోత్సహిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా విభాగాలకు ప్రత్యేక అవకాశం కల్పించి ఉత్సాహవంతులైన యువతను ప్రోత్సహించడం వలన సమన్యాయం జరిగే అవకాశం కేవలం కాంగ్రెస్ పార్టీలో మాత్రమే ఉందన్నారు. యువజన నాయకులు క్రమశిక్షణ, చిత్తశుద్ధితో పనిచేసిన వారిని అధిష్టానం తప్పకుండా గుర్తిస్తుందని అన్నారు. పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపెల్లి నాగరాజు, జిల్లా కార్యదర్శి ఎండి. సజ్జు, హుజురాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు ఆడెపు శ్రీకాంత్, బొరగాల సంపత్, కందుల సందీప్, చింతల నరేష్, చిట్యాల రేవంత్, ఎండి.సల్మాన్, ఉపాధ్యక్షులు రేణికుంట్ల సందీప్, ప్రధాన కార్యదర్శులు అజయ్, ఎస్టి. సమీ,గాలీబ్ నవీన్,ఆసిఫ్,ఆకినపల్లి శ్యామ్, మార్కెట్ కమిటి డైరెక్టర్ బండారి సదానందం,ఖాలీక్ హుస్సేన్, సంగెం శ్రీనివాస్, కొలిపాక రమేష్, మాచర్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరుముడి....

**- భక్తిశ్రద్ధలతో పూజలు**
**- శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు**

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలోని అయ్యప్ప స్వామి, ఉమా మహేశ్వర ఆలయంలో గురుస్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప మాలాధారణ దీక్ష స్వాములకు ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు.



గురువారం ఇరుముడి కట్టుకున్న మలాధారణ దీక్ష స్వాములు అయ్యప్ప శబరి యాత్రకు బయలుదేరారు. దీనికి ముందు అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఇరుముడిలో ఏర్పాటు చేసిన ముద్ర టెంకాయ నెయ్యి నింపడానికి శబరిమలలో సాక్షాత్తు అయ్యప్ప స్వామికి నిర్వహించే నేయాభిషేకంలో భాగస్వాములు అయినట్లుగా భావించి పూజలో పాల్గొన్నారు.



## హుజురాబాద్ ఏసిపికి సన్మానం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జీని గురువారం ఆయన కార్యాలయంలో తెలంగాణ ఉద్యోగుల గెజిటెడ్, ఎన్జీవో ఉపాధ్యాయుల, పెన్షనర్ల, కార్మికుల జెఏసి రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేశారు. ఈ ప్రాంతంలో వివిధ హెూదాల్లో పనిచేసిన శ్రీనివాస్ జీ ప్రజల హృదయాల్లో మంచి పేరు తెచ్చుకున్నారని, మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.



## చొప్పదండి మున్సిపాలిటీ అభివృద్ధికి 36.50 లక్షలు మంజూరు

**సూర్య,చొప్పదండి**

చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సూచన మేరకు చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు సంబంధించి కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి 36.50 లక్షల రూపాయల డిఎంఎఫ్టీ నిధులను మంజూరు చేసినట్టు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. నియోజకవర్గంలో ఉన్న ఏకైక మున్సిపాలిటీ చొప్పదండి అని, అలాగే నియోజకవర్గ కేంద్రం కూడా కావడంతో అభివృద్ధికి ఎమ్మెల్యే సత్యం కట్టుబడి ఉన్నారని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.



## మానేటి లఘు చిత్ర పోటీల అవార్డుల ప్రదానోత్సవం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ ఫిలిం సొసైటీ, తెలంగాణ లఘు చిత్రాల నిర్మాతల మండలి సంయుక్తంగా తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో నిర్వహించిన మానేటి లఘు చిత్ర పోటీలు 2024 అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని జనవరి 4న సాయంత్రం 5.00 గంటలకు ఫిలిం భవన్‌లో ఏర్పాటు చేసినట్లు ఫిలిం సొసైటీ అధ్యక్షుడు పొన్నం రవిచంద్ర, ఫెస్టివల్ కోఆర్డినేటర్ కె లక్ష్మీ గౌతమ్‌లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా




తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ డాక్టర్ జి.వెన్నెల హాజరవుతున్నారని తెలిపారు. సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ గా నియమితులైన తర్వాత మొదటిసారిగా వెన్నెల కరీంనగర్‌కు వస్తున్నట్లు తెలియజేశారు. విశిష్ట అతిథిగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ప్రత్యేక అతిథులుగా భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ,రాష్ట్ర మహాత్మ జ్యోతి బాపూలే విద్యాసంస్థల జాయింట్ సెక్రెటరీ GV.శ్యాం ప్రసాద్ లాల్ హాజరవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ లఘు చిత్ర నిర్మాతల మండలి అధ్యక్షులు తంగడ అశోక్ రావు,జ్యూరీ సభ్యులు అక్షర కుమార్, కే మల్లారెడ్డి, పి ఎస్ రవీంద్రలు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి లఘు చిత్ర నిర్మాతలు, దర్శకులు నటులు కళాకారులు కవులు రచయితలు అధిక సంఖ్యలో హాజరు కావాల్సిందిగా వారి విజ్ఞప్తి చేశారు.

## రేపు బాబా హుండీ లెక్కింపు

**సూర్య, కోరుట్ల టౌన్**

పట్టణంలోని సాయి బాబా దేవాలయ హుండీలను శనివారం లెక్కించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి రంజిత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ హుండీలను ఆలయ ఆవరణలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం 12 గంటలకు లెక్కించనున్నట్లు పేర్కొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థను రూపుమాపేందుకు...

## -ఆపరేషన్ స్మైల్ -XIను విజయవంతం చేద్దాం -రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

**సూర్య-గోదావరిఖని:**
రెస్టారెంట్లు, గ్యారేజీలు, ఇళ్లలో బాల కార్మికులుగా పనిచేస్తున్న వారిని, భిక్షాటన, మానవ అక్రమ రవాణా కోసం కూడా దోపిడీకి గురవుతున్న బాల కార్మిక వ్యవస్థను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ కోరారు. ప్రతి ఏడాది జనవరి ఒకటవ తేదీ నుండి 31 వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ స్మైల్-XI ను ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పని చేసి విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ మేరకు గురువారం ఇక్కడి పోలీస్ కమిషనరేట్ లో వివిధ ప్రభుత్వ శాఖ ల అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో సీపీ పాల్గొని మాట్లాడారు. ఆపరేషన్ స్మైల్-XI లో పాలుపంచుకొంటున్న ప్రతి ఒక్క అధికారి ముగ్గురు పిల్లలను రెస్క్యూ చేయాలనీ కోరారు. ప్రతీ ఒక్కరి జీవితంలో బాల్యం అమూల్యమైనదని, దానిని అనుభవించటం ప్రతీ పౌరుని హక్కు అని, క్షణికావేషంలో పిల్లలు తొందరపాటులో చిన్న చిన్న విషయాలకే తల్లి దండ్రులను విడిచి ఇంటికి దూరంగా ఉంటున్నారని, ఇట్టి అవకాశాన్ని ఆసరాగా తీసుకొని కొందరు వారిని ప్రమాదకర పనులు చేపిస్తున్నారని తెలిపారు. అలాంటి వారిని గుర్తించి చట్ట పరిధిలో కఠిన శిక్షలు పడేలా చూడాలని సూచించారు. తప్పి పోయిన పిల్లలను వెతికి 'దర్పణ్ ' అప్లికేషన్ ద్వారా వారిని గుర్తించి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచి తిరిగి వారి తల్లి దండ్రుల వద్దకు చేర్చి వారి శోకాన్ని తీర్చాలని అన్నారు. భిక్షాటన చేస్తున్న వారి గురించి, బాలకార్మికుల గురించి ఎప్పటి కప్పుడు సమాచారం ఇవ్వడానికి చైల్డ్ హెల్ప్ లైన్ కు చెందిన 1098, 112 నెంబర్ల గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని చెప్పారు. ప్రతీ పోలీస్ డివిజన్ స్థాయిలో ఒక సబ్-ఇన్స్పెక్టర్ తో పాటుగా ఒక మహిళా పోలీస్ అధికారి, నలుగురు సిబ్బంది, వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో నెల రోజుల పాటు ఇదే పనిపై



ఇటుక బట్టి లు, వివిధ రకాల పరిశ్రమలు, రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, ట్రాఫిక్ జంక్షన్లు, క్షుణ్ణంగా పరిశీలించి కుటుంబాలకు దూరంగా ఉంటున్న పిల్లలను గుర్తించాలని చెప్పారు. స్కూల్స్ కు వెళ్లకుండా వివిధ కారణాల వల్ల డ్రాపౌట్ అయిన పిల్లల తల్లి దండ్రులకు నచ్చ చెప్పి తిరిగి వారిని తిరిగి పాఠశాల కు పంపే ఏర్పాటు చేసి వారికి కొత్త జీవితాన్ని ఇవ్వాలని అన్నారు. ఇంకా ఈ సమావేశం లో కమిషనరేట్ అడిషనల్ డీసీపీ (అడ్మిన్) సి.రాజు ఏసిపి మల్లారెడ్డి, ఇన్స్పెక్టర్ జి.రమేష్ బాబు, ఎస్ఐ రాజేష్, శైలజ, లచ్చన్న, శరణ్య, సిడబ్ల్యూసి ఛైర్మెన్ శ్రీధర్, జిల్లా వైద్యాధికారి అన్నప్రసన్న కుమారి, లేబర్ ఆఫీసర్ హేమలత, సత్యనారాయణ, డి.సి.పి.ఓ కమలాకర్, ఆనంద్, పిఓ జితేందర్, డి.ఇ.ఓ సెక్టర్ ఆఫీసర్ సత్యనారాయణ మూర్తి, అజీవ ఋద్దీన్ దబీర్, సంజీవయ్య, లీగల్ ప్రొబేషనరీ ఆఫీసర్ రజీత, చైల్డ్ లైన్ ఉమాదేవి, రమాదేవి, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరు లైసెన్స్‌ను కలిగి ఉండాలి

## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ -రాజన్న సిరిసిల్ల పోలీస్ ఆధ్వర్యంలో రెండవ విడత డ్రైవింగ్ లైసెన్స్ మేళా.

## - దరఖాస్తు చేసుకున్న 700 మంది యువతీ యువకులు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**
రాజన్న సిరిసిల్ల జిల్లాలో డ్రైవింగ్ వచ్చిన ప్రతి ఒక్కరు లైసెన్సులు కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కోరారు. డ్రైవింగ్ లైసెన్సుల కోసం గ్రామీణ ప్రాంత యువతి,యువకులు పడుతున్న ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రెండవ విడత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను గురువారం ఆయన ప్రారంభించారు. సిరిసిల్ల ఆర్టీవో కార్యాలయంలో జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లో పరిధి నుండి వచ్చిన 30 మంది యువతి యువకులకు పరీక్షలు నిర్వహించి లెర్నింగ్ లైసెన్సులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ జిల్లాలో 18 సంవత్సరాలు నిండి డ్రైవింగ్ వచ్చిన ప్రతి ఒక్కరికి లైసెన్స్ ఉండాలనే ఉద్దేశ్యంతో జిల్లా



పోలీస్ శాఖ,రోడ్ రవాణా శాఖ ఆధ్వర్యంలో రెండవ దశ లైసెన్స్ మేళా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి గ్రామీణ ప్రాంత యువకుల నుండి మంచి స్పందన లభించిందన్న ఎస్పీ, ఇప్పటివరకు 700 దరఖాస్తులు వచ్చాయన్నారు. దరఖాస్తు చేసుకున్న వారందరికీ దశలవారీగా పరీక్షలు నిర్వహించి డ్రైవింగ్ లైసెన్స్ అందజేయడం జరుగుతుందని ఎస్పీ వివరించాం ు.ప్రస్తుత రోజుల్లో ద్విచక్ర వాహనం లేని ఇల్లు లేదని,వాహనం ఉన్నా చాలా మంది డ్రైవింగ్ లైసెన్స్ లేకుండానే వాహనాలతో రోడ్లపైకి వస్తున్నారు. లైసెన్స్ లేకుండా వాహనం నడిపే వారికి రోడ్డు భద్రతపై అవగాహన సరిగా లేకపోవడంతో ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడినప్పుడు ప్రమాద భీమా వర్తించదని వెల్లడించారు. డ్రైవింగ్ లైసెన్స్ కావలసిన యువతి యువకులు ఆయా మండలాల్లోని పోలీసు స్టేషన్లో సంప్రదిస్తే డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించేందుకు పోలీస్ శాఖ తోడ్పడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు కృష్ణ, శ్రీనివాస్,డిటిఓ లక్ష్మణ్, వంశిధర్, రజిని దేవి, సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

## -కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**
కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీ ల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని తెలిపారు. అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు,ర్యాలీలు నిర్వహించకూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుంది అన్నారు.ఈ చట్టం అమలులో వుండగా ఇతరులను గాయప రిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదు.జన సంచారం మరియు



అనుమతి పత్రాలలో పేర్కొన్నబడిన ప్రాంతాలలో మ్యూజిక్ లు, పాటలు, ప్రసంగాలు, రణగొణ ధ్వనులు చేయవద్దని కోరారు. ఈ ఉత్తర్వులు ఈనెల 31 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని నగర పోలీస్ కమీషనర్ తెలిపారు.

# జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.

**సూర్య జగిత్యాల ప్రతినిధి**
జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల ( జనవరి 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు. జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.



# ప్రభుత్వ వైద్యశాలలో సమయపాలన పాటించండి

## - సిబ్బంది బయోమెట్రిక్ ఏర్పాటు చేయాలి
## - ఆధునీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి
## - జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**
ప్రభుత్వ వైద్యశాలలో సిబ్బందికి బయోమెట్రిక్ ఏర్పాటు చేసి సమయ పాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశించారు. జగిత్యాల జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సివిల్ హాస్పిటల్ సూపరిండెంటెండ్, ప్రిన్సిపాల్ అధికారులతో గురువారం కలెక్టర్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. సివిల్ హాస్పిటల్ లో శానిటేషన్, కలర్స్ సోమవారం నుండి ఈ నెల లాస్ట్ వరకు పనులు కంప్లీట్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఎమర్జెన్సీ వార్డులలో ఆక్సిజన్ పైప్ లైన్స్ అందే విధంగా ఏర్పాటు చేయాలని, నర్సింగ్ సిబ్బందికి, పారామెడికల్ సిబ్బందికి బయోమెట్రిక్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూపరిండెంటెండ్, ప్రిన్సిపాల్ నీ ఆదేశించారు. అటెండెన్స్ సమయపాలన పాటించాలని బయోమెట్రిక్ ఇంజనీర్ ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ గౌతమ్ రెడ్డి ప్రిన్సిపాల్ డాక్టర్ సయ్యద్ సైఫ్ ఖాద్రి, ఇన్చార్జి సూపరిండెంటెండ్ డాక్టర్ సుమన్, ఆర్ ఎం ఓ లు ఎం డి యాకూబ్ పాషా, డాక్టర్ టి విజయ్ రెడ్డి, డాక్టర్ నవీన, డిసిహెచ్ ఎస్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# భూముల సర్వే పటిష్టంగా జరిగేందుకు చర్యలు

## - కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**
పరిపాలనలో భాగంగా సర్వే ల్యాండ్ రికార్డ్స్ శాఖ నిర్వహించే భూముల సర్వే పటిష్టంగా జరిగే ందుకు అవసరమైన సంపూర్ణ సహకారం అందిస్తా మని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సర్వే ల్యాండ్ రికార్డ్ శాఖకు ఆధునిక పరికరాలు అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే ల్యాండ్ రికార్డ్స్ శాఖ ఆధునికరణ, జిల్లాలో నిర్వహించే భూముల సర్వే నాణ్యత నైపుణ్యం పెంపుదలకు సర్వే శాఖకు ఒక డి.జి.పి.ఎస్, 6 రోవర్ లను అందించడం జరిగిందని, వీటిని వినియోగించుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు త్వరితగతిని అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి గంగయ్య,అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్ శ్రీనివాసులు, డి.ఐ గణపతి, తహసీల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి విద్యార్థి ఆత్మహత్య...

## - న్యూ ఇయర్ విషెస్ చెప్పాడని దాడి... మనస్థాపనికి గురై

## - బీముని మల్లారెడ్డిపేటలో విషాదం

**సూర్య గంభీరావుపేట**
న్యూ ఇయర్స్ సందర్భంగా తనతో చదువుకున్న అమ్మాయికి విషెస్ చెప్పా డని అమ్మాయి కుటుంబీకులు పదవ తరగతి చదువుతున్న అబ్బాయిపై దాడి చేయడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న సంఘటన గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. కుటుంబీకులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం భీముని మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన చింతకింది శివ కిషోర్ (16) తనతో పాటు పదవ తరగతి చదువుతున్న అదే గ్రామానికి చెందిన విద్యార్థినికి న్యూ ఇయర్ విషెస్ చెప్పడంతో అమ్మాయి కుటుంబీకులు బంధువులు అంబటి హరిబాబు, కందుకల నవీన్ గెరిగంటి రాకేష్ కాసారం ప్రవీణ్ సోమారపు నివాస్ లు శివకిషోర్ అనే యువకుడి పై దాడి చేయడంతో మనస్థాపానికి గురై పదవ తరగతి చదువుతున్న విద్యార్థి శివ కిషోర్ ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి తల్లి చింతకింది సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ఎల్. శ్రీకాంత్ తెలిపారు. పదవ తరగతి విద్యార్థి శివ కిషోర్ మృతి చెందడంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.



# రెండు రోజుల్లో ఇండ్ల సర్వేను 100 శాతం పూర్తి చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

రెండు రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను 100 శాతం పూర్తి చేయాలని మంథని డివిల్ పిఓ కె.సతీష్ కుమార్ అన్నారు. రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గ్రామపంచాయతీ రికార్డులను, పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. తదనంతరం గ్రామంలో జరుగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించి పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. సిబ్బంది కి తగు సూచనలు అందచేశారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఆకస్మిక సందర్శన చేసి పరిశీలించారు. రోజుకు 50 ఇండ్లు సర్వే తగ్గకుండా చేయాలని, అలాగే సర్వే జరుగుతున్న క్రమంలోనే 100 శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేను రెండు రోజుల్లో 100 శాతం పూర్తి చేయాలని, ప్రతి రోజూ సర్వే ను ఉదయం 7.00 గంటల కే ప్రారంభించాలని సూచించారు. గడువు తేదీలోగా పూర్తి చేయాలని, సర్వే పూర్తి అయ్యేంత వరకు ఎటువంటి సెలవులు ఉండవని ఆదేశించారు. వారి వెంట సంబంధిత పంచాయతీ కార్యదర్శి సిహెచ్.శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.



## సహకార సంఘం కాలమానిని ఆవిష్కరించిన తహసిల్దార్

**సూర్య,రాయికల్**



మండలంలోని భూపతిపూర్ గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ రూపొందించిన నూతన కాలమానిని రాయికల్ తహశీల్దార్ అబ్దుల్ ఖయ్యూమ్, సహకార సంఘం అధ్యక్షులు ఏనుగు ముత్యం రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సహకార సంఘం చేసిన అభివృద్ధి పను లను తహసిల్దార్ కు,సంఘం అధ్యక్షులు వివరించారు.ఈ కార్యక్రమం లో సంఘం ఉపాధ్యక్షులు నాగుల మల్లయ్య,డైరెక్టర్లు కొమ్ము గంగ రాజం, నేతుల లక్ష్మి నారాయణ,నిమ్మల భారతి శేఖర్ రెడ్డి,,మల్యాల జలపతి,కొసరి మహేష్,రొట్ల గంగరాజు, సంఘ సెక్రటరీ ఎల్లాల చంద్రశేఖర్, రెవిన్ ఇన్స్పెక్టర్ పద్మయ్య,సంఘ సిబ్బంది, నాయకులు,రైతులు పాల్గొన్నారు

## నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ

**సూర్య, ఎండపల్లి**



సామాజిక సేవా కార్యక్రమాలే అజెండా గా, డ్రగ్స్ మహమ్మారిపై యువతను నిరంతరం చైతన్య పరుస్తున్న థింక్ ఫర్ సొసైటీ అధ్యక్షులు మంతెన సంజీవ్ ఆధ్వర్యంలో రాజారాం పల్లి గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు పోడేటి సతీష్ గౌడ్ తల్లి పోడేటి లక్ష్మీ 11వ వర్ధంతి ని పురస్కరించుకొని గురువారం 50 మంది నిరుపేద కుటుంబాలకు నెల రోజులకు సరిపడా నిత్యవసర సరుకులను థింక్ ఫర్ సొసైటీ ట్రస్టు ద్వారా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రాజారాం పల్లి గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు పోడేటి సతీష్ గౌడ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో థింక్ ఫర్ సొసైటీ ట్రస్ట్ అధ్యక్షులు మంతెన సంజీవ్ మన్నే మనోజ్, రేగుంట అంజి, ఆర్ఎల్వి విజయ్ కుమార్, పాల్గొన్నారు.

## రోడ్లపై ధాన్యం ఆరబోస్తే కఠిన చర్యలు, ఎస్సై రమేష్

**సూర్య ఓదెల**



ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రైతులకు పోలీసు వారు విజ్ఞప్తి చేశారు. రోడ్లపై వడ్లు ఆరబెట్టడం , నేర్పడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని, తీవ్రంగా గాయపడిన సంఘటనలు జరుగుతున్నందున గుర్ల పల్లి నుంచి గుంపుల, గూడెం ,కొలనూర్ ఓదెల వరకు గల డబుల్ రోడ్డుపై, ఇతర రహదారులపై రైతులు వరి ధాన్యం కుప్పలను పోయరాదని వరి ధాన్యం కుప్పల పై వరదలు పరిచి, రాళ్లు పెట్టడం చేయకూడదని ఎస్సై దీకొండ రమేష్ అన్నారు. వడ్లు నేర్పడం, ఆరబోయటం వల్ల ప్రమాదాలు జరిగితే ధాన్యానికి సంబంధించిన కుప్పల యజమానుల పై కేసులు నమోదు చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోనబడునని ఆయన అన్నారు.

## కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన అల్పాహారం ఏర్పాటు

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన అల్పాహారం కార్యక్రమాన్ని జిల్లా ఇంటర్ విద్య అధికారి బి. నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో విద్యా ర్థుల హాజరు శాతాన్ని పెంచడానికి,రానున్న వార్షిక పరీక్షలలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి కళాశాల అధ్యాపకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు.ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జిందం రాజేష్ ఉపన్యాసకులు చౌదారపు శ్రీనివాస్,దేవేందర్, మనోహర్ రెడ్డి, రాజ మౌళి,రవీందర్,రహీం,సిద్ధికి, శ్రీనివాస్,మోహన్,వెంకట నరసయ్య, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాల మధ్య ఉన్న విద్యుత్ తీగలను తొలగించాలని వినతి

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ వెనకాల ఉన్న ఇండ్లు ప్లాట్ల మధ్య గల విద్యుత్ స్తంభాలను తొలగిం చాలని కోరుతూ కాలనీ వాసులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ దాదాపు 30 ఏళ్ల క్రితం వ్యవసాయ సేద్యం నిమిత్తం విద్యుత్ స్తంభాలను అధికారులు ఏర్పాటు చేశారని, అవి ఇప్పుడు ఇళ్ల మధ్య ఉండడంతో తమకు ఇబ్బందిగా మారిందని, ఇట్టి విద్యుత్ స్తంభాలను తీగలను తొలగించాలని సంబంధిత అధికారులకు గతంలో విన్నవించామని, అయినా గాని ఇప్పటికీ వాటిని తొలగించలేదని,మళ్లీ వాటిని ఫిల్టర్ బెడ్ నిర్మాణం కోసం పునరుద్ధరించడం జరుగుతుందని ఇట్టి విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్,జిల్లా విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించినట్లు కాలని వాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు మోర హనుమాన్లు,నాయకులు చిట్టి,నరసయ్య అంజయ్య, గంగపోషాలు,గంగారాం,రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండలాధ్యక్ష పదవికి ఏడు నామినేషన్లు

**సూర్య - కథలాపూర్**



మండల బిజెపి అధ్యక్ష పదవికి ఏడుగురు నామినేషన్లు వేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్ ఎన్ రెడ్డి తెలిపారు. గురువారం మండల ంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో అధ్యక్ష పదవికి మల్యాల మారుతి, నరేద్ర రవి, జిల్ల సత్యనారాయణ, మామిడి పెల్లి ప్రవీణ్ గౌడ్, గండిక లింగం, తెడ్డు మహేష్, పాలెపు నరేష్ లు నామినేషన్లు వేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు కంటే సత్యనారాయణ, సీనియర్ నాయకుడు రాచమడుగు వేంకటేశ్వర రావు, కాశోజీ ప్రతాప్, బద్రి సత్యం, బంద అంజయ్య, గడ్డం జీవన్ రెడ్డి, మరిపెల్లి గణేష్, ముస్కరి కిషోర్, సునీల్, వీరేందర్, శ్రీకర్ తదితరులు ఉన్నారు.

## పాఠశాలకు పూర్వ విద్యార్థుల చేయూత

**సూర్య, రాయికల్**

మండలంలోని భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-04 పదవ తరగతి పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి పది వేల వ్యయంతో కుర్చీలు,రేకుల షెడ్డు నిర్మాణానికి చేయూతను అందించారు.ఈ సందర్భంగా గ్రామ నాయకులు ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఉమ్మెంతల వెంకటరమణి,పూర్వ విద్యార్థులు గోపాలకృష్ణ,గంగాధర్, సంతు, తిరుపతి, సతీష్, పాఠశాల తాజా మాజీ చైర్మన్ జక్కుల రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యాయులు బొల్లే చిన్నయ్య,మహేష్, సంజయ్,వేణు,రాజగోపాల్, సురేష్, కమరుద్దీన్, హుస్సేన్,వంశీ,ఉపాధ్యాయురాళ్ళు ,విద్యార్థులు పాల్గొన్నారు.



## ధర్మ మార్గాన్ని సూచించేందుకే వేదాలు

**సూర్య- కోరుట్ల**



మానవ జీవన విధానానికి, వికాసానికి అవసరమైన ధర్మ మార్గాన్ని చూపించేవే వేదాలని డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ అన్నారు. కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో 'అష్టాదశ పురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞం'లో భాగంగా బ్రహ్మవైవర్త పురాణ సప్తాహంలో భాగంగా ప్రవచనం భక్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ పాశ్చాత్య మోజులో ఆధునిక జీవనానికి అలవాటు పడిన మనందరికీ వేదవ్యాసుని పురాణాలే పుణ్య మార్గాలన్నారు. బ్రహ్మవైవర్త మహాపురాణంలోని గణపతి అవతార విశేషాలను మహేశ్వర శర్మ సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్ష కార్యదర్శులు మంచాల జగన్, బట్టు హరికృష్ణ, కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్, కన్వీనర్ మోటూరి రాజేంద్రప్రసాద్, నిర్వాహకులు రాచమడుగు శ్రీనివాసరావు, వనపర్తి చంద్రం, చలిగంటి వినోద్, బోగ శ్రీధర్, పెన్నంశెట్టి భానుమూర్తి, మంచాల రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్, డి.టీ.పి శిక్షణ తరగతులు ప్రారంభం

**సూర్య-గోదావరిఖని:**



సింగరేణి కాలరీస్ రామగుండం ఏరియా-1 ఆధ్వర్యంలో పట్టణం లోని తిలక్ నగర్ సెంటర్ డౌన్ లోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్ప్రైజెస్ (ఎంఎస్ఎంఇ) ఆధ్వర్యంలో కంప్యూటర్, డి.టీ.పి శిక్షణ తరగతులను గురువారం సాయంత్రం రామగుండం శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ కోర్సులో 25 మందికి నిరుద్యోగులకు 45 రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా తిలక్ నగర్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ఎదుట ఉన్న స్థలంలో నూతన పార్క్ ఏర్పాటు చేయగా అందులో రాజ్ ఠాకూర్ మొక్కలు నాటారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, డిజియం పర్సనల్ కిరణ్ బాబు, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, నాయకులు పాతపల్లి ఎల్లయ్య, ఎంఎస్ఎంఇ (ఎన్జీవో) పెద్దపల్లి జిల్లా బాధ్యులు ఎండి.మస్తాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో పలువురు అధికారుల బదిలీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న పలువురు అధికారులను బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేశారు. సూపరిండెంట్ ఆఫ్ మైన్స్ కొత్తగూడెం జెవిఆర్ ఓసీపీ-2 లో పనిచేస్తున్న పి.నరసింహారావు ను కెపి యూజి మైన్ కి, మణుగూరు ఓసీపీ లో పని చేస్తున్న బి.రాజేశ్వర్ రావు ను కొత్తగూడెం జెవిఆర్ ఓసీపీ-2 కు, అడిషనల్ మేనేజర్ లు మణుగూరు కెపి యూజి మైన్ లో పని చేస్తున్న బి.వెంకటేశ్వర్లు ను మణుగూరు ఓసీపీ కి, భూపాలపల్లి కెటికె-1 ఇంక్లైన్ లో పనిచేస్తున్న మాత్యుస్ జాన్సన్ ను ఆర్జీ-1 డివిజన్ జిడికె-11 ఇంక్లైన్ కు, ఆర్జీ-1 డివిజన్ జీడికే-11 ఇంక్లైన్ లో పనిచేస్తున్న జి.మహేష్ ను ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ కి, ఆర్జీ-1 డివిజన్ జీడికె-11 ఇంక్లైన్ లో పనిచేస్తున్న రావూరి చంద్రశేఖర్ రావు ని భూపాలపల్లి కెటికె-8 ఇంక్లైన్ కు, కొత్తగూడెం జెవిఆర్ ఓసీపీ-2 లో పనిచేస్తున్న గౌతం రాజేష్ రెడ్డి ని బెల్లంపల్లి ఏరియా ఖైరగుర ఓసీపీ కి, ఎస్ఈ (ఎస్ఏంపిఎం) మణుగూరు పికె ఓసీపీ లో పనిచేస్తున్న వి.నాగ రమేష్ ను మణుగూరు క్వాలిటీ కి బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది.

**నూతన జూనియర్ ఎస్టేట్ అధికారులకు పోస్టింగులు:-**

సింగరేణి సంస్థ లో నూతన జూనియర్ ఎస్టేట్ అధికారులకు పోస్టింగులను ఇస్తూ సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్, డైరెక్టర్(పా) జి.వెంకటేశ్వర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. భూపాలపల్లి డివిజన్ కు వాసం దీపక్ ను, శ్రీరాంపూర్ ఏరియా కు నేరెళ్ల మహేష్ గౌడ్ ను, కొత్తగూడెం ఏరియా కి మారీదు మధుమిత ను, ఆర్జీ-1 డివిజన్ కు నేరెళ్ల నీలేష్ గౌడ్, బెల్లంపల్లి ఏరియా కి భుక్యా రజనీకాంత్ నాయక్, మందమర్రి ఏరియా కు అసిఫ్ మహమ్మద్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## జేఎన్టీయూ కు ముగ్గురు జూనియర్ అసిస్టెంట్ల నియామకం

**సూర్య, సెంటినరీ కాలనీ**


సెంటినరీ కాలనీలోని మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలకు ముగ్గురు జూనియర్ అసిస్టెంట్ లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల గ్రూప్-4 ఫలితాలు వెలవడగా, అందులోనుండి ముగ్గురిని జేఎన్టీయూ కళాశాలలో నియమించారు. కె.విజయ పాల్, ఎం.సుప్రియ,కే.బాల నాగమ్మ లు విధులలో చేరారు.

# రైతులు "మన ఊరు- మన కూరగాయలు" కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలి

## - ఉపకులపతి డాక్టర్ దండ రాజిరెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**

రైతులు "మన ఊరు- మన కూరగాయలు" కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ దండ రాజిరెడ్డి అన్నారు. సికింద్రాబాద్ లోని రాష్ట్రపతి నిలయం "ఫ్లవర్ అండ్ హార్టికల్చరల్ ఫెస్టివల్" (ఉద్యాన ఉత్సవ్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ములుగు పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, పెద్దపల్లి జిల్లా నుండి వివిధ గ్రామాలకు చెందిన 50 మంది రైతులను పంపించే కార్యక్రమంలో ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ దండ రాజిరెడ్డి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పెద్దపల్లి జిల్లా రైతులతో వివిధ పంటల గురించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వరి, పత్తి, మొక్కజొన్న తో



పాటు ఉద్యాన పంటలు పండించాలని వారు సూచించారు. జిల్లాలోని కొన్ని గ్రామాలను ఎంచుకొని ఆ గ్రామంలో కూరగాయలు పండించే విధంగా "మన ఊరు- మన కూరగాయలు" కార్యక్రమాన్ని చేపట్టవలసిందిగా రైతులకు సూచించారు. ఆ గ్రామంలోని పండిన కూరగాయలు ఆ గ్రామ జనాభా కి సరిపడిన తర్వాతనే వేరే గ్రామాలకు, పట్టణాలకు అమ్ముకోవాలని సూచించారు. రానున్న ఆరు నెలల కాలంలో ఈ కార్యక్రమాన్ని కొన్ని గ్రామా ల్లో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించాలని విజ్ఞాన కేంద్రం( రామగిరి ఖిల్లా) ఈ విషయంలో ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. ఉద్యాన శాస్త్రవేత్త కృషి విజ్ఞాన కేంద్రం (రామగిరి) భాస్కర్ రావు పూలు, విలువ ఆధారిత పదార్థాల తయారీ, ఎండు పూలతో వివిధ రకాల ఉత్పత్తులను వాణిజ్యపరంగా రైతులు ఆదాయం పొందుటకు తయారీ విధానాన్ని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ డి.విజయ, డాక్టర్.ఎ .శ్రీనివాస్, ఉద్యాన శాస్త్రవేత్త బి.భాస్కరరావు, విస్తరణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్. టి.వినోద్ కుమార్,పెద్దపల్లి జిల్లా నుంచి 50 మంది రైతులు పాల్గొన్నారు.

# జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి నాగేపల్లి గ్రామ పంచాయతీకి సంబంధించిన స్థలాల అమ్మకం గురించి గురువారం జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య కు మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య ఫిర్యాదు చేశారు. సింగరేణి పునరావసరమైన నాగేపల్లి గ్రామ భూ నిర్వాసితులకు మంథని, పెద్దపల్లి ప్రధాన రహదారిని అనుకుని పునరావాసం కింద ఇంటి స్థలాలను కేటాయించారు. ప్లాట్లు కేటాయించిన సమయంలో కొన్ని ప్లాట్లను గ్రామ అవసరాల కోసం ఎవరికి కేటాయించకుండా ఖాళీగా వదిలేశారు. ఇట్టి ఖాళీ ప్లాట్లపై కన్నేసిన కొంతమంది అమాయక ప్రజల అవసరాల ఆసరాగా తీసుకుని సొంతానికి అమ్ముకొని డబ్బులు వాడుకున్నారు. ఇట్టి ప్లాట్ల విక్రయాలపై విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుని ప్లాట్లు విక్రయించగా వచ్చిన డబ్బులను గ్రామపంచాయతీ కి జమ చేయించగలరని ఆయన కోరారు.




# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సరంలో భాగంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ తీపిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ 2025 సంవత్సరంలో ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదివి రాబోవు పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరారు. గతంలో చేసిన పొరపాట్లను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో ప్రతి విద్యార్థి మంచి నడవడితో ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు, కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్, ఉపాధ్యాయినిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువతలో ఐక్యతను పెంపొందించడమే లక్ష్యంగా పటేల్ క్రికెట్ లీగ్ పోటీలు

## - మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

యువతలో ఐక్యతను పెంపొందించేందుకు, వారి ప్రతిభనువెలికితీసేందుకు పటేల్ క్రికెట్ లీగ్ పోటీలు జనవరి 10, 11, 12 తేదీల్లో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించనున్నట్లు మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ తెలిపారు.నగరంలోని తన మీకోసం కార్యాలయంలో, మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం, పటేల్ యూత్ ఫోర్స్, మున్నూరు కాపు ప్రజా ప్రతినిధులతో కలిసి టోర్నమెంట్ పోస్టర్లను ఘనంగాఆవిష్కరించారు. ఈ సందర్భంగా చల్ల హరిశంకర్ మాట్లాడుతూ,క్రీడలు యువతకు ఒక అద్భుతమైన వేదిక. ఈ పోటీలు కేవలం క్రీడాపరమైన ప్రతిభను మాత్రమే కాకుండా యువతలో ఐక్యత, సహకారం, లక్ష్యసాధన




వంటి విలువలను కూడా పెంపొందిస్తాయి. పటేల్ క్రికెట్ లీగ్ పోటీలు మున్నూరు కాపు యువతకు స్ఫూర్తినిచ్చే ఘట్టంగా నిలుస్తాయి అన్నారు.ఈ క్రికెట్ పోటీలు యువతలో కొత్త ఆశయాలకు నాంది పలుకుతాయనీ, యువకుల ఉత్సాహానికి ఒక మంచి వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు . మున్నూరు కాపు యువత ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం, పటేల్ యూత్ ఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ,మున్నూరు కాపు యువతలో ఐక్యతను ప్రోత్సహించడం, వారి ప్రతిభను వెలికితీయడం, అలాగే క్రీడాభివృద్ధికి మద్దతు ఇవ్వడమే ఈ టోర్నమెంట్ ముఖ్య లక్ష్యం. విజేతలకు ప్రత్యేకంగా నగదు బహుమతులు అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్ పటేల్, ప్రధాన కార్యదర్శులు సూదుల వెంకటరమణ పటేల్, సహాయ కార్యదర్శి రాచమల్ల సుగుణాకర్ పటేల్, సత్తినేని శ్రీనివాస్, బొల్లం లింగమూర్తి, ముప్పిడి సునీల్, ఆవుల శ్రీనివాస్, పెంట అజయ్, మారుతి పటేల్, గుమ్మడి శ్రీనివాస్, కొట్టే మల్లేశం, జెల్లోజు శ్రీనివాస్ కుల సంఘ సభ్యులు యూత్ ఫోర్స్ కోర్ కమిటీ సభ్యులు గాజుల శ్రీనివాస్ పటేల్ , పాల్గొన్నారు.

# తెలంగాణ జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా క్యాలెండర్ ని జిల్లా అటవీశాఖ అధికారి ఎం.రవి ప్రసాద్ ఆవిష్కరించారు. గురువారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అసోసియే ్షన్ క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల రేంజ్ ఆఫీసర్ పద్మారావు, రాయికల్ రేంజ్ ఆఫీసర్ టీ.భూమేష్, స్ట్రైకింగ్ ఫోర్స్ రేంజ్ ఆఫీసర్ దేవదాస్, స్ట్రైకింగ్ ఫోర్సు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ జి.శ్రీనివాస్, సెక్షన్ ఆఫీసర్ నరేష్, అజ్మీర గోపాల్, జిల్లా అధ్యక్షుడు రవికుమార్ , ఉపాధ్యక్షుడు అరుణ్ కుమార్, కార్యదర్శి రవీందర్ నాయక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రమణారెడ్డి, జాయింట్ సెక్రెటరీ చైతన్య శ్రీ, కోశాధికారి సాయి రామ్, కార్యాలయ సిబ్బంది అరుణ్, ముజాహిద్ రహీం తదితరులు ఉన్నారు.



# విద్యార్థులకు మార్గదర్శకంగా నిలిచిన టీచర్ ఖుర్షీద్ జహాన్ బేగం

## - ఆర్జీ-2 ఎస్వోటు జిఎం ఏం.రాముడు

**సూర్య, సెంటినరీ కాలనీ**

విద్యార్థులకు మార్గదర్శకంగా టీచర్ ఖుర్షీద్ జహాన్ బేగం నిలిచిందని ఆర్జీ-2 ఎస్వోటు జిఎం ఏం.రాముడు అన్నారు. ఆర్జీ-2 ఏరియా పరిధి లోని 8వ కాలనీలోని సింగరేణి కాలరీస్ హై స్కూల్(సెక్టార్-3) సోషల్ టీచర్ ఖుర్షీద్ జహాన్ బేగం ఉద్యోగ విరమణ వేడుక అట్టహాసంగా సాగింది. డిసెంబర్-31 వ తేదీన ఉద్యోగ విరమణ పొందిన ఖుర్షీద్ జహాన్ బేగం 37 సంవత్సరాల సుదీర్ఘ కాలం అనుభవం సోషల్ టీచర్ గా, ఎన్విరాన్మెంట్ కార్యక్రమాలు, సోషల్ అవేర్నెస్ కార్యక్రమాలు, మహిళా సాధికారత కార్యక్రమాలతో పాటు వృత్తినే దైవంగా భావించి అంకిత భావంతో ఎంతో మంది విద్యార్థులకు మార్గదర్శకంగా నిలించిందని ఎస్ఓటు జీఎం ఏం. రాముడు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, డీజీఎం (పర్సనల్ %డ% ఏరియా అధికార ప్రతినిధి) అనిల్ కుమార్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుందర్ రావు, అన్ని సింగరేణి పాఠశాలల హెడ్ మాస్టర్స్, 8 వ కాలనీ ప్రైవేట్ పాఠశాలల హెడ్ మాస్టర్స్, పూర్వ విద్యార్థులు, స్నేహితులు, బంధువులు మరియు పాఠశాల టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంథని గ్రంథాలయాన్ని సందర్శించిన గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్

**సూర్య మంథని**

మంథని గ్రంథాలయాన్ని పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ గురువారం రోజు సందర్శించారు. అనంతరం రీడర్స్ మరియు సిబ్బందితో గ్రంథా లయంలోని సౌకర్యాల గూర్చి, పుస్తకాల గురించి తెలుసుకొని, రాబోవు కాలంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో ఈ గ్రంథాలయంలో నీటిబోరు, రీడర్స్ కు టాయిలెట్స్ ,లైబ్రరీని డిజిటలైజేషన్ చేయడానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్ ను గ్రంథాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సనాతన ధర్మ గీత ప్రచార సమితి కార్యదర్శి మేడగోని రాజమౌళి గౌడ్ చైర్మన్ కు భవద్గీతను అందించి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది చంద్రుపట్ల రమణకుమార్ రెడ్డి, మంథని గ్రంథాలయ శాఖ అధికారి మురళి, పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయ అధికారులు, పాఠకులు పాల్గొన్నారు.



# మాజీ ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ కోలేటి మారుతి, వ్యాపారస్తులు కోలేటి అంజన్న, కోలేటి వేణు తల్లి కోలేటి సుశీల ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని గురువారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సుశీలమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు .ఈ కార్యక్రమంలో కేశోరాం కాంట్రాక్ట్ యూనియన్ మాజీ అధ్యక్షుడు సూర సమ్మయ్య, మాజీ జడ్పీటీసీ సదానందం, మాజీ మార్కెట్ చైర్మన్ అజీమ్ ఖాన్, రాజిరెడ్డి, పాల్గొన్నారు.